కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 13 ఆగష్టు , 2025 16 పేజీలు



# అతి భారీ వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు.. విద్యుత్ పునఃరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ.. సీఎం రేవంత్ రెడ్డి

2వ పేజీలో...

# సిగ్నల్స్ కట్



## తప్పు ఎవరిది.. ఒకరిపై మరొకరు సాకులు పనిచేయని సిగ్నలింగ్.. ఇంకా ట్రా"ఫికరే"

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: సమర్థులైన వారు తమకు అప్పగించిన పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తుంటారు. ఆటంకాలు ఎదురయినా పట్టించుకోరు. కానీ కరీంనగర్ కార్పొరేషన్ అలా కాదు. అధికారులు కాంట్రాక్టర్ లపై నెట్టడం... కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించకుండా అధికారులే జాప్యం చేస్తున్నారని ఆరోపించడం షరా మామూలుగా మారింది. స్మార్ట్ సిటీ పథకంలో బాగంగా ఏర్పాటు చేసిన సిగ్నల్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడం,వెనుక గల అసలు కారణాలపై ప్రభాతవార్త కథనం..

## పిల్లికి ఎలుక సాకు అన్నట్టు

4వ పేజీలో...



## హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు సిబిఐకి బదిలీ చేసిన సుప్రీంకోర్టు

మంథని ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన హైకోర్టు అడ్వకేట్లు గట్టు వామన్ రావు పీవీ నాగమణి హత్య కేసు విచారణను సిబిఐ కి బదిలీ చేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు ఆదేశాలు జారీ చేసింది. 2021 ఫిబ్రవరి 17న మంథని పెద్దపల్లి రహదారిలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వామన్ రావు నాగమణిలు హత్యకు గురైన సంగతి తెలిసిందే మంథని కోర్టులో కేసు విచారణ కోసం వెళ్ళి వస్తుండగా వీరిద్దరూ హత్యకు గురి గురయ్యారు ఈ కేసులో పలువురిని అప్పుడు పోలీసులు అరెస్ట్ చేశారు.

2వ పేజీలో...

# రాత్రిపూట అలాయ్-బలాయ్.. పగలు ఆరోపణలు.. ప్రత్యారోపణలు..

## ఎఐటియుసి-ఐఎన్‌టియుసి కార్మిక సంఘాలపై.. సికాస కార్యదర్శి అశోక్ మండిపాటు.. మిల్‌టెంట్ పోరాటాలకు సిద్ధం కండి.. కార్మికులకు సికాస పిలుపు..



సింగరేణి కార్మిక సమాఖ్య
(సి.కా.స)

పత్రిక ప్రకటన తేది: 10.08.2025

సింగరేణి కార్మికులను మోసగిస్తున్న AITUC, INTUC, BMS, TBGKS సంఘాలు...
యాజమాన్యంతో కుమ్మక్కై, కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్న నాయకులు...

సింగరేణిలో జనరల్ అసెంబ్లీ ఎన్నికలలో ఉష్మ వాగ్దానాలు చేసి మభ్యపెట్టి కోల్ బెల్ట్ లో అత్యధిక MLA స్థానాలను గెలుచుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం క... సమస్యను పరిష్కరించలేదు.

10వ పేజీలో...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో నాటి నుండి నేటి వరకు సింగరేణి కార్మికులను ఆ సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, టిబిజికెఎస్ సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై సింగరేణి కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని ఎఐటియుసి-ఐఎన్‌టియుసి గుర్తింపు పొందిన సంఘాల నాయకులు ఎర్రజెండాలను అడ్డుపెట్టుకుని ఆ సంఘాలకు ప్రాతినిథ్యం వహిస్తూ, రెండు సంఘాలు కుమ్మక్కై రాత్రి వేళలో అలాయ్-బలాయ్‌లు తీసుకుంటూ, పగలు ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ కార్మికులను మభ్యపెడుతున్నారని వారు స్వలాభాలకు ఎవరికి అందినంతగా వారు దండుకుంటున్నారని ఇప్పటికైన సింగరేణి కార్మిక వర్గం కాంట్రాక్ట్ కార్మికులు మిల్‌టెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని.. సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కోల్‌బెల్ట్ ఏరియా కార్యదర్శి అశోక్ మంగళవారం పత్రిక విలేకరులకు పంపిన ఒక సుదీర్ఘలేఖలో పిలుపునిచ్చారు.




## ఫోన్ పేలో రూ.10వేల లంచం తీసుకొని ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్ ..

### వివరాలను వెల్లడించిన ఎసిబి డీఎస్పీ విజయ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త : నగదు రూపంలో లంచం తీసుకుంటే దొరికి పోతానని, డిజిటల్ మార్గంలో లంచం తీసుకున్న ఓ అధికారిని ఎసిబి అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్న సునీల్ ఓ బాధితుని వద్ద ఫోన్ పే ద్వారా తీసుకోగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. బాధితుడు తన భూమి సర్వే కోసం 8 నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు.

2వ పేజీలో...

## హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు సిబిఐకి బదిలీ చేసిన సుప్రీంకోర్టు

మంథని ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన హైకోర్టు అడ్వకేట్లు గట్టు వామన్ రావు పీవీ నాగమణి హత్య కేసు విచారణను సిబిఐ కి బదిలీ చేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కు ఆదేశాలు జారీ చేసింది. 2021 ఫిబ్రవరి 17న మంథని పెద్దపల్లి రహదారిలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వామన్ రావు నాగమణిలు హత్యకు గురైన సంగతి తెలిసిందే మంథని కోర్టులో కేసు విచారణ కోసం వెళ్లి వస్తుండగా వీరిద్దరూ హత్యకు గురి గురయ్యారు ఈ కేసులో పలువురిని అప్పుడు పోలీసులు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల అడ్వకేట్లు మర్డర్ కేసు విషయంలో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశాయి. దీంతో అప్పుడు ప్రభుత్వ ఐజి నాగిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలని ఆదేశించింది. రామగుండం కమిషనరేట్ పరిధిలోని జరిగిన ఈ హత్య కేసులో కుట్రకోనం దాగి ఉందని వామన్ రావు తండ్రి కిషన్ రావు పలుమార్లు ఆరోపించారు. అంతేకాకుండా వామన్ రావు పీవి నాగమణిల హత్య కేసు పారదర్శకంగా జరగలేదని సిబిఐ కి కేసు విచారణ బాధ్యతలు అప్పగించాలని కోరుతూ సుప్రీంకోర్టును కూడా అభ్యర్థించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన కోర్టు తెలంగాణ ప్రభుత్వం నుండి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. వామన్ రావు నాగమణిలో హత్య కేసును సిబిఐ కి అప్పగించడానికి తమకేమీ అభ్యంతరం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించింది. మంగళవారం విచారించిన సుప్రీంకోర్టు కేసును సిబిఐ కి బదిలీ చేయాలని ఆదేశించింది.వామన్ రావు పి వి నాగమణి హత్య కేసు పై సిబిఐ అధికారుల బృందం విచారణ చేపట్టి అవకాశాలు ఉన్నాయి 2021 ఫిబ్రవరి 17న జరిగిన పరిమాణాలు కేసులో అరెస్ట్ అయిన వారి ద్వారా దర్యాప్తు అధికారులు సేకరించిన వాంగ్మూలాలను వాంగ్మూలాలను క్షుణ్ణియంగా స్టడీ చేయనుందని సమాచార మొదట రామగుండం కమిషనరేట్ పోలీసులు చేపట్టిన దర్యాప్తుపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాత సిబిఐ అధికారులు ఓ నిర్ణయానికి రానున్నట్లు సమాచారం వామన్ రావు నాగమణి హత్యకు గల కారణాలు నిందితులు చెపుతున్న విషయాలను పరిశీలించడంతోపాటు కుట్ర కోణం ఏమైనా దాగి ఉందా అన్న కోణంలో సిబిఐ అరా తీయనుంది ఈ కేసుతో సంబంధం ఉందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి కూడా నోటీసులు ఇచ్చి విచారణ చేయనున్నట్లు సమాచారం

## అతి భారీ వరదల నేపథ్యంలో
## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సీఎం రేవంత్ రెడ్డి

**రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు**
**విద్యుత్ పున:రుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ**
**ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లో సిద్ధం చేసుకోవాలి.. భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అతి భారీ వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం ,రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు. హైడ్రా, జిహెచ్ఎంసి ,మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజి కు తరలించాలని సీఎం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజర య్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫోన్ పేలో రూ.10వేల లంచం తీసుకొని
## ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్ ..

వివరాలను వెల్లడిరచిన ఎసిబి డీఎస్పీ విజయ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నగదు రూపంలో లంచం తీసుకుంటే దొరికి పోతానని, డిజిటల్ మార్గంలో లంచం తీసుకున్న ఓ అధికారిని ఎసిబి అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్న సునీల్ ఓ బాధితుని వద్ద ఫోన్ పే ద్వారా తీసుకొగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. బాధితుడు తన భూమి సర్వే కోసం 8 నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇందుకు సంబంధించి సర్వే రిపోర్ట్ కోసం సర్వేయర్ రూ.20వేల లంచండం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు రూ.10 వేలు ఫోన్ పే ద్వారా, ఓ ప్రైవేట్ వ్యక్తి సర్వేయర్ ద్వారా ఫోన్ పే చేపించుకున్నాడు. అయిన ఇంకా సర్వే చెయ్యకపోవడంతో బాధిడుతు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ప్రైవేట్ సర్వేయర్ రాజేందర్ రెడ్డి నుండి 10 వేల రూపాయలు జ్యులై 9 తేదీన ఫోన్ పే చేయించుకున్నారు. దీంతో కాల్ రికార్డింగ్స్, ఫోన్ పే ట్రాన్స్‌సాక్షన్స్ ఆధారంగా సర్వేయర్ సునీల్, ప్రైవేట్ సర్వేయర్ ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎసిబి డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.



## పెండింగ్ అభివృద్ధి పనులు
## త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హ్ష పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. సిసి రోడ్లు, ఆసుపత్రి మరమ్మత్తులు, సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ నెల 13 నుండి 17 వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ సూచనల మేరకు ముందు జాగ్రత్త చర్యగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సహాయం కోసం 0878 2997247 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు వారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు...

### ఈ కారు ఎవరిది..?
## ఇక్కట్లు పడ్డ ఖాతాదారులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు అంటే.. ప్రజలకు సేవకులు అన్న విషయాన్ని విస్మరించి, కొన్ని సంస్థల్లో ఉద్యోగులు ప్రజల పట్ల యాజమానుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ బ్యాంక్ భారత ప్రభుత్వ అతిపెద్ద బ్యాంకు. ఈ బ్యాంకులో వేలాది మంది ఖాతాదారులు కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపారకేంద్రం. అలాంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జమ్మికుంట గాంధీచౌక్‌లో గల బ్యాంకులో బ్యాంకు ఉద్యోగి మంగళవారం ఎక్కడ వర్షం వచ్చి తన కారు తడుస్తుందోనన్న ఆలోచనతో బ్యాంకులోనికి వెళ్లే గేటు రహదారిపై తన కారును పార్కింగ్ చేయడంతో బ్యాంకు లోనికి, బయటకు వచ్చే బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. అసలే వ్యాపారకేంద్రం, అపై ఇరుకైన బ్యాంకు ప్రాంగణం. నిత్యం కోట్లాది రూపాయల లావాదేవీలు ఎవరు బ్యాంకులో జమచేసిన కొట్ల రూపాయలే.. బ్యాంకు నుండి విడిపించుకుపోయిన కోట్ల రూపాయలే.. ఇలాంటి బ్యాంకుకు పెద్ద పెద్ద వ్యాపారస్తులు రైస్, కాటన్, జిన్నింగ్ మిల్లుల యాజమానులు ఇతర వ్యాపార, వాణిజ్య వర్గాలు, ఉద్యోగులు, మహిళా సంఘాలు, రైతులు సబ్బండ వర్గాల ఖాతాదారులు యాభై ఏళ్లుగా ఈ బ్యాంకులోకి వచ్చిపోతుంటారు. పట్టణంలో ఎక్కడ స్థలం లేనట్టుగా ఇరుకైన బ్యాంకు ప్రాంగణంలో బ్యాంకు ఉద్యోగి కారును పార్కింగ్ చేసి ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేయడం పట్ల బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. బ్యాంకుకు వచ్చిన ప్రతి ఒక్కరు ఎవరిది ఈ కారు.. తొవ్వల పెట్టిళ్లు.. కారు తీయమనండి అంటూ బ్యాంకు లోనికివెళ్లి ఖాతాదారులు మొరపెట్టుకున్న ఆ ఉద్యోగి కారును మాత్రం బ్యాంకు టైం అయిపోయేదాక తీసిన పాపాన పోలేదు. బ్యాంకు ఉద్యోగుల తీరుపై పట్టణంలో సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది.



# దేశంలో సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం తెలంగాణ

**-పేదోళ్లకు ఇందిరమ్మ రాజ్యంలో ఇందిమ్మ ఇండ్లు**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త:





పదేళ్లలో బిఆర్ఎస్ పది పథకాలు అమలు చేస్తే... సంవత్సరంలోపే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పది సంక్షేమ పథకాలు అందిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి, పాత మడిపల్లి, ఆశన్నపల్లి, పెగడపల్లి గ్రామాల్లో మంగళవారం సీసీ రోడ్లు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణాలను ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి ప్రొసిడిరగ్స్ పత్రాలను అందజేశారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో నూతన సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద తరుగు పేరా దోపిడీ చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక రెండు లక్షల లోపు రుణమాఫీ జరిగిందని అన్నారు. రుణమాఫీ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే మీ మీ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో రుణమాఫీ రైతుల పేర్లు, ఎంత రుణమాఫీ జరిగిన విషయాన్ని గోడ ప్రతులు అంటించడం జరిగింది అన్నారు. రుణమాఫీ విషయములో గగ్గోలు పెట్టే ప్రతిపక్ష నాయకులు రుణమాఫీలో వారి పేర్లు ఉండడంతో ప్రస్తుతం నోరు మూసుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులైన బావా బామ్మర్దులు లేనివి కల్పించి ప్రజలు మధ్య పెట్టే పనిలో పడ్డారని వారి మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరు అన్నారు. సంవత్సర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు తాను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్లలో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల వేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ రాం చందర్ రెడ్డి, మరియు మార్కెట్, సింగిల్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఎంపీడీవో, హౌసింగ్ డిఇ, ఏఈ, ఆయా గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కోసం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ విద్రోహ దినం అయినా సెప్టెంబర్ ఒకటో తేదీన పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టి జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ చైర్మన్ నాగేందర్ రెడ్డి కన్వీనర్ రవి బాబు ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓ పి ఎస్ విధానంను పునరుద్ధరించాలని వారు కోరారు .కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57,58 లను అనుసరించి 2004 సంవత్సరం కు నోటిఫికేషన్ ద్వారా ఎంపిక 2004 తర్వాత ఉద్యోగం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు.మహ ధర్నాకు వేలాదిగా ఉద్యోగ ఉపాధ్యాయులు తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు రాఘవ సుగుణాకర్ పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవియన్ రాజు, భూపాల్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రత్నాకర్ రావు, జమున, చందన, వేణు గోపాల్ రావు, పద్మ, అనుజ, విజయ్ రావు, ఉమేశ్, శ్రీనివాస్, ప్రభాకర్, వాజిద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుడి ఘటనపై రాష్ట మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుడైనా రాజా గంగారం పట్ల సిబ్బంది అమానుష ప్రవర్తనపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కి బీసీ న్యాయ వాదుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ దివ్యాంగుడైన రాజా గంగారాం తన సమస్య పరిష్కారం కాకపోవడతో తన బాధను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని కలెక్టర్ కోసం వేచిచూస్తున్న క్రమంలో అధికారులు , సిబ్బంది అత్యుత్సాహంతో దివ్యాంగుడు అని చూడకుండా గంగారాం ను బయటకు ఈడ్చుకుంటూ వెళ్ళటం బాధాకరం అని అన్నారు. అంతేగాక ఈ క్రమంలో కుర్చీలోంచి జారిపడిన రాజా గంగారాం ను అమానుషంగా ఈడ్చుకుంటూ వెళ్ళటం అదే సమయంలో కలెక్టర్ గారు చూసి చూడనట్టు ప్రజావాణి జరిగే హాలులోకి వెళ్లడం మీడియా ద్వారా చూసిన సభ్య సమాజం నుండి పెద్ద ఎత్తున విమర్శలు రావడం తెలిసిందేనని అన్నారు. ఇప్పటికైనా దివ్యాంగుడైన రాజా గంగారాం సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా దివ్యాంగుడైన గంగారాం పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని దోషులపై చర్యలు తీసుకోవాలని రాష్ట మానవ హక్కుల కమిషన్ ను ఉమా మహేష్ కోరినట్లు తెలిపారు.

# గొల్లపల్లిలో చోరి

**-- వెండి, బంగారం, నగదు చోరి**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో గల బండి సమ్మయ్య అనే వ్యక్తి ఇంట్లో సోమవారం చోరి జరిగింది. హుజురాబాద్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బండి సమ్మయ్య గత నెల రోజుల క్రితం నుండి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సర్జరి చేసుకొని చికిత్స పొందుతున్నాడు. ఇటీవల కాలంలో కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి తిరిగి మళ్ళీ వెళ్ళిపోయారు. ఇంటిలో ఎవరూ లేరని భావించిన దొంగలు ఇంటిలో చొరబడి 18 తులాల వెండితో పాటు 3 గ్రాముల బంగారం, 8 వేల రూపాయల నగదును చోరి చేసినట్లు బాధితురాలు సమ్మక్క తెలిపింది. ఇంటికి వేసిన తాళాలు సైతం పగలగొట్టి ఎత్తుకొని వెళ్లారని, పక్కింటి వారు సమాచారం ఇస్తే ఇంటికి వచ్చి చూడడం జరిగిందని పేర్కొన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన చెన్నాం రవి (29) అనే యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారావు తిరుపతి తెలిపారు. జమ్మికుంట బ్రాస్ బ్యాండ్ లో కూలి పని చేసేవాడని, ఏదో కారణం వలన మడిపల్లి గ్రామ సమీపంలో గల రైలు పట్టాలపై ఏదో రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయి ఉంటాడని తెలిపారు. మృతునికి వివాహం కాలేదని, మృతుని మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుని తల్లి మధునమ్మ అన్న ప్రశాంత్ వచ్చి చూసి గుర్తు పట్టినట్లు తెలిపారు. శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంటకు తరలించి మార్చురిలో భద్రపరిచి కేసును రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారావు తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఏజెంట్ మోసం చేయడంతో ఆర్థికంగా నష్టపోయామనే బాధతో యువతి ఆత్మహత్య

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన నల్లమోతు శ్రీనివాస్ కూతురు హర్షిత ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాలని అనుకుంది. ఈ క్రమంలో హైదరాబాద్ కు చెందిన కొందరు ఏజెంట్లను సంప్రదించగా అమెరికా పంపిస్తామని వారు చెప్పడంతో ఏడాది క్రితం రూ.10 లక్షలు ఇచ్చింది. ఏజెంట్లు అమెరికా పంపకపోగా డబ్బులు కూడా రిటర్న్ ఇవ్వకపోవడంతో మోసపోయింది. ఆ తర్వాత జర్మనీ వీసా కోసం హర్షిత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది దీంతో వీసాల కోసం పెద్ద మొత్తంలో అప్పులు కావడంతో తీవ్రంగా కుంగిపోయింది. కొన్ని రోజుల తర్వాత వెళ్లొచ్చని హర్షితకు కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పినప్పటికీ మనస్తాపం చెంది ఐదు రోజుల క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీకి తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం హర్షిత మృతి చెందింది. హర్షిత మృతితో హస్నాబాద్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి హర్షిత కుటుంబానిది స్వస్థలం ఏపీ కాగా కొన్నేళ్ల క్రితమే బతుకుదెరువు కోసం వలస వచ్చినట్లు స్థానికులు తెలిపారు.

# డ్రగ్స్ డిస్పోజల్ టీం గంజాయి దహనం

**-35 కిలోల గంజాయి సుమారు 9 లక్ష రూపాయల విలువ**

**-గంజాయి ఉత్పత్తి చేసిన విక్రయించిన కఠిన చర్యలు**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గంజాయి ఉత్పత్తి చేసిన రవాణా, విక్రయాలు చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా సుమారు రూ: 9 లక్షల విలువ గల 35.96 కిలోల గంజాయి దహనం చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 36 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 35.96 కిలోలను, ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన గంజాయి విలువ సుమారు 9 లక్షలు రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ గా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కమిటీ సభ్యులుగా ఎస్ వి డిఎస్పీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఉండడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 36 కేసులలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దింపుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సి.ఐ లు రవి,కరుణాకర్, ఆర్ ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయం ఆవరణలో రైతుల నుండి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సమర్పించాలన్నారు. మేడిపల్లి మండలంలో కొత్తగా 357 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు, భీమారం మండలం లో 279 పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని, వీరిలో అర్హులైన రైతులందరూ వెంటనే



దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలను కుంటే, ఈ నెల 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

## కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త పై అవగాహన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళా బృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త, డెంగ్యూ మలేరియా, ప్లాస్టిక్ పైన పాట రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గడి మార్కెట్ ఏరియాలో, వివేకానంద నగర్ లో, నంది చౌరస్తా, కొత్త బస్టాండ్ లో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త, సింగిల్ యూస్ ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించామన్నారు . ప్రజలు ఇంటి నుంచి వచ్చే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తలు గా వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలని కోరారు. రోడ్లమీద కానీ మురికి కాలువలో గాని ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అకౌంటెంట్ ఆఫీసర్ శివకుమార్, ఇంచార్జ్ సానిటరి ఇన్స్పెక్టర్ అశోక్, టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పి లు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లును పరిశీలించిన అధికారులు

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండల కేంద్రంలో నిర్మిస్తున్నటువంటి మోడల్ ఇందిరమ్మ ఇల్లును ఎంపీడీవో నీరజ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ గల్ఫ్ కన్వినర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెడిమల్ల గంగాధర్, చెక్కపెల్లి సంజీవ్, చెక్కపెల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్, మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్ గౌడ్, పెద్ది స్వామి రెడ్డి, హైమద్ ఇండ్ల శ్రీను, ఉత్కం లక్ష్మి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాలను ఖచ్చితంగా నమోదు చేయాలి:

**కోరుట్ల (కథలాపూర్)/మేడిపల్లి, ప్రభాతవార్త :**

కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట్, సిరికొండ గ్రామాల్లో మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలన్నారు. యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరాపై ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రైతులకు సంబంధించిన భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది, ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేసుకోగలరని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు



ఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బందిపై, వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు. అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ

**భీమారం, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్ అధ్వర్యంలో భీమారం మండల కేంద్రం లో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించే విధంగా స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశం పట్ల, జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంచే ఈ కార్యక్రమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు గంగారెడ్డి, బద్దం జలపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ రాము, సూర రాజశేఖర్, అదువల గంగారం, పల్లి భీమయ్య, లింగారెడ్డి, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తున్నాం

**కోరుట్ల, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఇతర ఇండియా కూటమి ఎంపీ లను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. దేశం లో ఎన్నికలనిర్వహనలో సిఈసి పూర్తిగా విఫలమై పాలక బీజేపీ కి లబ్ది చేకూరె విధంగా పని చేసిన విషయం ఆధారాలతో ప్రజలముందు రాహుల్ గాంధీ ఉంచారని, దానికి సమాధానం చెప్పకుండా కేంద్ర ప్రభుత్వం గాందేయపద్ధతి లో అహింస యూతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీ తదితరులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.ఈ సమావేశం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానందచారి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యువజన, యాంటీ ర్యాగింగ్ దినోత్సవం వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్లలోని వెటర్నరీ సైన్స్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ యువజన, యాంటీ ర్యాగింగ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ హాజరై యాంటీ ర్యాగింగ్, యువజన దినోత్సవంపై ప్రత్యేక ప్రసంగం చేసి విద్యార్థులను ప్రేరేపించారు. విద్యార్థులలో యువశక్తి ప్రోత్సాహం, ర్యాగింగ్ నివారణపై సామూహిక అవగాహన పెంపొందించారు. వాదప్రతివాదం, క్విజ్, పోస్టర్ మేకింగ్, షార్ట్ ఫిల్మ్ మేకింగ్ వంటి విభాగాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకలో కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా. ఎం.శ్రీనివాస్, డా.సుష్మ, డా. సునిల్ ఆనంద్ అదనపు ఓఎస్ఏ డా. విశాల్ పాల్గొన్నారు.

## అర్ధరాత్రి కత్తితో దాడి వ్యక్తికి గాయాలు

కోరుట్ల, ప్రభాతవార్త : ఇద్దరు వ్యక్తుల మధ్య డబ్బుల విషయంలో గొడవ జరగగా ఒక వ్యక్తి మరో వ్యక్తి పై కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం పట్టణంలోని బంజారా నగరకు చెందిలకావత్ గణేష్, శ్రీనివాస రోడ్ కు చెందిన పోతువంచ గిరిరాజ్ లకు గతంలో ఐచర్ వ్యాన్ డబ్బుల విషయంలో జరుగుతున్నాయి. ఈ గొడవలను మనసులో పెట్టుకొని లకావ త్ గణేష్ పోతువంచ గిరిరాజును చంపాలనే ఉద్దేశంతో సోమవారం రాత్రి కత్తితో దాడి చేయగా, ఈ దాడి నుండి అతను తప్పించుకోగా అతనికి ఎడమ తొడకు కత్తి గాయమైనది. పోతువంచ గిరిరాజు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ లు తెలిపారు.

## డ్రైనేజీ, ఇంకుడు గుంత పరిశీలన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో మంగళవారం స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా నిర్మించిన డ్రైనేజీ వివరన ఇంకుడు గుంత ను పరిశీలించిన ఎంపీడీవో వొడెల రామకృష్ణ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతను, న్యూట్రి గార్డెన్ పర్యవేక్షి ంచారు. అనంతరం సర్వరాజుపల్లి లో ఈత ప్లాంటేషన్లో భాగంగా ఈత మొక్కలను నాటి ప్లాంటేషన్ త్వరగా పూర్తిచేయాలని క్షేత్ర సహాయకునికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత కేఎల్.మహేంద్ర

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

గనులు, డిపార్ట్మెంట్లపై ఘనంగా కేఎల్ మహేంద్ర 18వ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులకు పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు కేఎల్. మహేంద్ర అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం కేఎల్. మహేంద్ర 18వ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్స్, ఓసిపి 5లలో ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో మహేంద్ర చిత్ర పటాలకు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిడికె 2ఎ గనిపై జరిగిన గేట్ మీటింగ్లో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కెఎల్.మహేంద్ర జీవితం భారత కార్మిక వర్గ ఆరాట పోరాటాలతో ముడి వేసుకొన్నదని అన్నారు. కార్మిక సంఘాల నిర్మాతగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులుగా, వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడుగా విస్తరించిన ఆయన జీవితం దశాబ్దాల భారత కార్మికోద్యమ సజీవ చరిత్ర అని ఆయన అన్నారు. ముఖ్యంగా నేడు సింగరేణి కార్మికులు ప్రతి సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాల నుంచి లాభాల్లో వాటా పొందుతున్నామంటే కేఎల్ మహేంద్ర ఆనాటి పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. నాడు కార్మికుల్లో అందించిన చైతన్యంతో 10శాతం ఉన్న లాభాల్లో వాటా బోనస్ను నేడు 33 శాతంకి తెచ్చుకోగలిగామని ఆయన అన్నారు. సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి నేటి వరకు సింగరేణిలో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని, రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ సమావేశం, ఒకసారి సి అండ్ ఎండి స్థాయి సమావేశాలు జరిగాయని, ఎన్నికల సమయంలో కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కొన్ని సంఘాలు ఏఐటియుసి పై అనవసరంగా విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. అనంతరం జిడికె 2ఎలో పని చేస్తున్న కొంతమంది మైనింగ్ స్టాఫ్, యువ కార్మికులు ఏఐటియుసిలో చేరగా, వారికి సీతారామయ్య, మడ్డి ఎల్లా గౌడ్ యూనియన్ కండువాలు కప్పి యూనియన్లోకి ఆహ్వానించారు. యూనియన్లో చేరిన వారిలో హెడ్ ఓవర్ మెన్లు బండి ఐలయ్య, బుధారపు రాజేష్, మైనింగ్ సర్దార్లు అఖిల్, నవీన్లతో పాటు బదిలీ వర్కర్స్ మర్రోడి రాజేష్, అక్షయ్, గణేష్, మోదుగుల ప్రణీత్, మరో 35 మంది ఉన్నారు. ఏఐటియుసి జిడికె 2ఎ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ కారంపూరి వెంకన్న అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, మిట్ట శంకర్, గండి ప్రసాద్, సయ్యద్ సోహేల్, ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, బుడిమె సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, వేముల అశోక్, అజీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్పి చెల్లింపులలో జాప్యాన్ని నివారించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి అధికారుల వేతనాల్లో భాగమైన పి ఆర్ పి చెల్లింపు లో జరుగుతున్న అసాధారణ జాప్యాము, ఉద్యోగుల మాదిరి అధికారులకు ఫ్రీ ఎలక్ట్రిసిటీ చార్జెస్, పేర్క్ రింబర్స్మెంట్ వర్తింపు , అధికారుల దీర్ఘకాలిక పదోన్నతులు, ఇతర న్యాయపరమైన సమస్యల పరిష్కారములో జరుగుతున్న జాప్యాన్ని, నిరసిస్తూ,సింగరేణి అధికారుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం నిరసన వ్యక్తం చేశారురామగుండం ఏరియా 2 జీ యం ఆఫీసు ,గని డిపార్ట్మెంట్ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని బ్లాక్ బ్యాడ్జ్ ధరించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్జీ టు సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షుడు బీ. రాముడు, కార్యదర్శి సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు పాల నరేష్, జనార్దన్, , సుగుణాకర్, రామకృష్ణ, అధిక సంఖ్యలో అధికారులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న హుండీ ఆదాయం 33,25 ,578

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మంగళవారం 1ఏప్రిల్ 2025 నుండి 12 ఆగస్టు 2025 వరకు హుండీ లలో భక్తులు వేసిన డబ్బులను ఆలయ ఈవో బి సదయ్య, పర్యవేక్షణ అధికారి పి సత్యనారాయణ సమక్షంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి యొక్క హుండీ లను లెక్కింపు జరుపగా రూపాయలు 32,25,578 ఆదాయం వచ్చిందని ఎలాంటి మిశ్రమం రాలేదని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు హుండీ లెక్కింపులో కాబోయే ఆలయ కమిటీ ఛైర్మన్ చీకట్ల మొండయ్య, కమిటీ డైరెక్టర్లు తీర్థాల రాజారాం ,జంగం కొమురయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, అర్చకులు, దేవాలయ సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది తో పాటు శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల ఆరోగ్యం పట్ల చర్యలు తీసుకోవాలి

సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

టిఎన్టియుసి నాయకుల డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల ఆరోగ్యం పట్ల చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) జనరల్ సెక్రటరీ టి.మణిరాంసింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యుల, మందుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే చర్యలు ఒతీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా కార్పొరేట్ ఆసుపత్రిలో రిఫరల్ చికిత్సకు సుమారు 400 కోట్ల రూపాయల ఖర్చు చేసినట్లు యాజమాన్యం పేర్కొంటుందని, సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి కార్మికులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత వల్ల గుండె చికిత్సకు వైద్యులు అందుబాటులో లేక రిఫరల్ పంపిస్తే కరీంనగర్, హైదరాబాద్కి పేషంట్ చేరే వరకే మార్గమధ్యంలో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఆసుపత్రిలో వెంటనే గుండె సంబంధిత వైద్యుడు, న్యూరో సర్జన్, ఆర్థో వైద్యులను వెంటనే అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి వచ్చే కార్మికులు, కుటుంబాలు, పేషెంట్లకు మందుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే మందుల కొరత నివారించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం సాధించిన లాభాల వాటాను ప్రకటించి, కార్మికులకు 40శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ముదిగంటి దామోదర్ రెడ్డి,నాయకులు పెగడపల్లి రాజనర్సు, కొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని వన్టౌన్ పోలీసులు బిజెపి నాయకులను మంగళవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని పెద్దమ్మ గుడిని కూల్చివేయడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో నిరసన కార్యక్రమాలకు నిలుపునిచ్చిన క్రమంలో స్థానిక బిజెపి నాయకులు తరలివెళ్తారని ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, పెద్దపల్లి జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి ఉన్నారు.

# బిజెపి నేతల హర్ ఘర్ తిరంగా యాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో మండలంలో హర్ ఘర్ తిరంగా యాత్రను మంగళవారం నిర్వహించారు. ఈ యాత్రలో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, జాతీయ జెండాలతో ఈ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంలో సీనియర్ నాయకులు జక్కుల నరహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి రిజర్వేషన్ బిల్లును నిజమైన బిసి వర్గాలకు అన్యాయం చేయకుండా, వారికి సరైన న్యాయం జరిగే విధంగా అమలు చేస్తే, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆ బిల్లును తప్పక ఆమోదం పొందేలా చేస్తుందని, బిసి హక్కులను కాపాడడం, వారికి తగిన రిజర్వేషన్లు అందించడం బిజెపి ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ మండల సీనియర్ నాయకులు మచ్చ విశ్వాస్, మండల కమిటీ నాయకులు బండారి శ్యామ్, ఇరువురాల శివకుమార్, పంగ రవి, ఓంకార్ భరత్, గుండబోయిన పృథ్వీరాజ్, కొమురవెల్లి విశ్వనాథ్, బియ్యాల మహేందర్, బూడిద హర్ష, రాదండి శ్రీనాథ్, గద్దం సతీష్, రాదండి శ్రీకాంత్, చిలకల రమేష్, తిరుపతి, అశోక్ తదితరులున్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగ యాత్రను మంగళవారం చేపట్టారు. బిజెపి పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన తిరంగా ర్యాలీ యాత్ర చీకరాయిలో ప్రారంభమై భోజన్నపేట, హనుమంతునిపేట, ధర్మాబాద్, ముత్తారం, గౌరెడ్డిపేట, రాఘవపురం మీదుగా పెద్దపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరిచే రాజకీయేతర ఉద్యమంల దేశవ్యాప్తంగా చేపడుతున్న తిరంగ యాత్రను పెద్దపల్లి మండలంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలరపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్రావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, మండల ఉప అధ్యక్షులు సబ్బు మల్లయ్య, మెడగోని శివయ్య, కార్యదర్శులు రెడ్డి శ్రీకాంత్, శీలరపు మహేష్, మేకల తిరుపతి పడాల శ్రీనివాస్ పడాల వీరేశం బుర్ర సదానందం,పూరెల్ల రాజేశం, బోదాసు అంజి, తాళ్ల సతీష్, గుడ్ల సతీష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ముంజ రాజేందర్, ఆనందరావు, వేల్పుల సురేందర్, వేల్పుల హరీష్, నక్క శ్రీనివాస్, లింగయ్య, అంజి తదితరులున్నారు

# గాయత్రి హోరెత్తించిన ఫ్రెషర్స్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు హోరెత్తించాయి. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ విద్య అనేది చాలా ప్రాముఖ్యమైనదని, విద్యార్థులు కష్టపడి చదివి అత్యున్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇంటర్ విద్యలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం అత్యుత్తమ మార్కులు సాధించిన కె.అనుశ్రీ, బి.శ్రీహర్షిని, సనా మహవీన్, లక్ష్మిప్రియ, అదేవిధంగా మరో ఏడుగురు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గాయత్రి జూనియర్ కళాశాలలో పని చేసే ఆయమ్మకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం విద్యార్థుల ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# హర్ గర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

### జిల్లా కన్వీనర్ రుద్ర శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం చేయాలని మెట్పల్లి పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ శాఖ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆగస్టు 10 నుండి 15 వ తేదీ వరకు ప్రతి బూతులో తిరంగ యాత్రను నిర్వహించాలని కోరడం జరిగింది. ముఖ్యఅతిథి గా హర్ గర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తిరంగ జండాను ప్రతి ఇంటికి పంపిణీ చేసి ఈనెల 13న ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలి హర్ ఘర్ తిరంగా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించాలి. ఈ యాత్రలో యువ మోర్చా సభ్యులు ముఖ్య పాత్ర పోషించాలి. ముఖ్యమైన కార్యక్రమం స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలు లేదా అమర వీరుల స్తూపాల దగ్గర శుభ్రపరచి దీపాలు వెలిగించి వారి త్యాగాలను స్మరించాలని పట్టణ స్థాయి సమావేశ్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి



సుఖేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెళ్ళ నవీన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి లు స్నుకేటి విజయ్, కుడుకల రఘు, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు జుంగుల అనిల్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మద్దెల లావణ్య, బొడ్ల నాగేష్, కార్యదర్శులు అరిగేలా రాకేష్, ముక్క నరేష్, గోపవేణి రమేష్ యాదవ్, కలిగోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్, గుండవేని శేఖర్, అంబాల జగన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

### సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



క్రీడలు మానసిక పునరుత్తేజానికి తోడ్పడుతాయి అని సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు అన్నారు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా, మంగళవారం మెట్ పల్లి స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో ప్రెసిడెంట్ లెవెన్ టీమ్‌పై మెజిస్ట్రేట్ లెవెన్ టీమ్ విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కెప్టెన్ కంతి మోహన్ రెడ్డి నిర్ణీత 15 ఓవర్లలో 129 పరుగులు చేయగా, మెజిస్ట్రేట్ టీమ్ 2 ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యం పూర్తిచేసి విజయం సాధించింది. మెజిస్ట్రేట్ జట్టు తరపున సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు మరియు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ బ్యాటింగ్ చేసారు. విజయం సాధించిన జట్టుకు ఆగస్టు 15 రోజు బహుమతి ప్రధానం ఉంటుందని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ మరియు క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్‌లు తెలిపారు. ఈ క్రీడలో ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, ఈసి కార్యవర్గ సభ్యులు ఓగులపు శేఖర్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, గజభీంకర్ వెంకటేష్, విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు వట్టిమల్ల గంగాధర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప అలయంలో సంకటహర చతుర్థి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని అయ్యప్ప స్వామి అలయంలో మంగళవారం సంకటహర చతుర్థి మహోత్సవం ఘణంగ జరిగింది. భక్తులు అలయం లో గణపతి, సుబ్రమణ్యం, అయ్యప్ప స్వామి, పంచముఖ అంజనేయస్వామి వారిని దర్శనం చేసుకోన్నారు. అలయకమిటీ అధ్వర్యం లో ఉదయం అర్చకులు అశోక్ శర్మ, సాగర్ శర్మలు అలయంలో గణపతి హోమం నిర్వహించారు. సాయత్రం గణపతికి పంచామృత అభిషేకాలు, లక్ష గర్కబిల్వలతో అర్చణ, చక్కర అభిషేకం జరిగింది. అనతరం అలయ ప్రాంగణంలో స్వామి వారి పల్లకి సేవ జరిగింది. అనతరం చంద్ర దర్శనం రాత్రి 0917 నిమిషాలకు చేసుకోని భక్తులు అన్నప్రసాద వితరణ కార్యమం లో బిక్షను స్వికరించారు. లాంభోదరునికి ప్రీతి పాత్రమైన మంగళవారం సంకట హర చతుర్థి రావటం తో అలయం భక్తులతో కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో అలయకమిటీ అధ్యక్షుడు దోమ్మటీ ప్రవిణ్, ఉపాధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ, పడిగెల నరేంధర్, జింధం శ్రీనివాస్, రోషం బాలు, గుండా లవకుమార్, పడిగెల నరేష్, బండారి విజయ్ , ర్యాగెల శ్రీనివాస్, గంప రాజేష్, ర్యాగెల కనక సోమేశ్వర్, ర్యాగెల లక్ష ్మణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభకు తరలివెళ్లిన నేతలు

వీణవంక, ప్రభాత వార్త:

హైదరాబాద్ రాజధానిలో మంగళవారం జరిగిన ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభకు వీణవంక మండలం నుండి ఎలవేని శ్రీకాంత్, ఎలవేని కుమార్, రానవేణి నాగయ్య, రానవేణి లక్ష్మయ్య, రానవేణి సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొని ముదిరాజుల ఐక్యత చాటారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర

మెట్ పల్లి, ప్రభాతవార్త:



బిజెపి మెట్‌పల్లి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చౌలమద్ది గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచన మేరకు మంగళవారం హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, హర్ ఘర్ తిరంగా యాత్ర మండల కన్వీనర్ చిలువేరీమల్లేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు ప్రతాప్, నాగేల్లి సంజీవ్, సుభాష్, శేఖర్, రవీందర్, చిన్నమల్లయ్య, రాజు, రమేష్, చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి మేడి చెల్మల రవి, కొట్టాల శ్రీనివాస్, మీసాల ప్రశాంత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో మెరుగైన సౌకర్యాలకు ఉపకేంద్రాలు

### పట్టణంలో విద్యుత్ ఉపకేంద్రం కొరకు స్థల పరిశీలన

### ఎన్పిడీసీఎల్ జిల్లా ఎస్ఈ సుదర్శనం

మెట్ పల్లి, ప్రభాతవార్త:



విద్యుత్ సరఫరాలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అదనపు విద్యుత్ ఉపకేంద్రాలు నిర్మించడం జరుగుతుందని జిల్లా ఎన్పిడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. పట్టణములో నిర్మించబోయే మూడవ కొత్త 33/11కేవీ సబ్స్టేషన్ కొరకు రేగుంట 13వ వార్డులో సేకరించిన స్థలాన్ని జగిత్యాల ఎన్పిడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం మెటుపల్లి పట్టణ, రేగుంట , వెంకట్రావుపేట అవసరాలకు రెండు సబ్స్టేషన్ లు ఒకటి వట్టివాగు పక్కన, రెండోది వెంకట్రావుపేట కుంట లో పని చేస్తున్నాయని, వీటితో సుమారు 24 వేల విద్యుత్ వినియోగదారులు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న డిమాండ్, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణానికి మూడవ సబ్స్టేషన్ కొరకు ప్రతిపాదనలు పంపగా.. ఎన్పిడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి రూ.1.30కోట్లతో రేగుంట కాకతీయ కాలువ పక్కన 13 వ వార్డులో పరిపాలన, సాంకేతిక అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. అలాగే టెండర్ల దశ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎస్ఈ అన్నారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి డిఈ మధుసూదన్, ఏడీఈ లు మనోహర్, రాజబ్రహ్మ చారి, ఏఈ రవి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఎరువుల విక్రయాలలో నిబంధనలు పాటించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, అగ్రోస్ రైతు సేవ కేంద్రాలలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ ఈపాస్ లో ఎరువుల అమ్మకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలలో నిబంధనలు తప్పకుండా పాటించాలి అని సూచించారు. ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఈపాస్ ద్వారా చేపట్టాలని తెలిపారు. అమ్మకాలు కి సంబందించిన రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటెయిన్ చేయాలి అని లేనిచో ఫర్టిలేజర్ లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందన్నారు. రైతులకి అవసరం మేరకే యూరియా విక్రయించాలని అధిక మొత్తం లో కొనేవారికి ఇవ్వరాదు అని సూచించారు. అలాగే రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించకుండ సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, సొసైటీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### -ఎంఈఓ బండారి మధు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఇబ్రహీంపట్నం ఎంఈఓ బండారి మధు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండల వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రధానోపాధ్యాయులు అందరూ పాఠశాల స్థాయి ప్రణాళికలను రచించుకుని వాటిని అమలు చేస్తూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విద్యార్థుల యొక్క ప్రగతి నివేదికలను సమీక్షి ంచి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారిని అన్ని రంగాల్లో ముందుకు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల యొక్క ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచవలసిందిగా తెలిపారు .ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క పాఠశాలలో అమలు చేయాల్సిందిగా కోరారు .ఎక్కడ కూడా జాప్యం చేయకూడదని అందరూ పాఠశాల యొక్క అన్ని విభాగాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 4వ సిపిఐ మహాసభల గోడ ప్రతుల ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిపిఐ 4వ మహాసభల గోడపత్రాలను సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ మంగళవారం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ మాట్లాడుతూ సమ సమాజమే లక్ష ్యంగా దున్నేవాడికే భూమి కావాలని ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ నాల్గవ మహాసభలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు . భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ప్రస్థానంతో ముందుకు సాగుతుందని కార్మికులు కర్షకులు అన గారిన వర్గాల ప్రజలతో మరింత మమేకం అవ్వడానికి ఈ నాలుగవ మహాసభ దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో స్నేహ ధర్మాన్ని పాటిస్తూనే అవసరమైన కార్మికుల కర్షకుల శ్రామికుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు .. . ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సాక్షాదారలతో దొంగ ఓట్లను



నిరూపించిన ప్రస్తుత అధికార పార్టీ సరియైన సమాధానాలు ఇవ్వడానికి సిద్ధంగా లేదని ఈ క్రమంలో జరపతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ నాల్గవ మహాసభలకు ఈ సమస్యలన్నీ కూడా వేదిక కాను ఉన్నాయని అన్నారు . ఈ మహాసభలను విజయ వంతానికి ఈ ప్రాంత ప్రజలు కూడా మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంతం రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు , మీసం లక్ష ్మణ్, అనసూర్య , నాగరాజు , వేణు , మల్లేశం తదితరులు పాల్గొన్నారు




## పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామపంచాయతీ ఆవరణలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి చిత్రపటాలకు గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు పాలభిషేకం చేశారు..ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద,బడుగు,బలహీన ప్రజల పార్టీ అని పేర్కొన్నారు.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేసి అండగా నిలవడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఫస్ట్ విడత బిల్లుల ఒక లక్ష రూపాయలు అకౌంట్లో జమకాబడినందుకు, రేషన్ కార్డులు మంజూరు కి కృషిచేసిన సీఎం రేవంత్



రెడ్డి, మంత్రులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,బూత్ అధ్యక్షుడు గాదం తిరుపతి,నక్క సురేష్,మందాటి దేవయ్య,గుండి శ్రీనివాస్,గుండ వేని మహేష్,నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## 108 అంబులెన్స్ సేవలను పరిశీలించిన డి ఎం హెచ్ ఓ

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



జిల్లాలోని అత్యవసర సేవలైన 108 అంబులెన్స్ ను జిల్లా వైద్యాధికారి రజిత మంగళవారం పరిశీలించారు. 108 వాహన సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ వాహనంలోని ఆక్సిజన్ నిల్వలు మానిటర్,ఏఈడి బీపీ ఆపరేటర్, సెక్షన్ ఆపరేటర్, లారింజో స్కోప్, అమ్బు బ్యాగ్స్, సర్వైకల్ కాలర్, స్ప్లింట్, ఫోర్ టేబుల్ ఆక్సిజన్ సిలిండర్, స్పైన్ బోర్డ్స్,తదితర అత్యవసర వైద్య పరికరాల ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ సేవలందించాలని, రానున్న నాలుగైదు రోజులు భారీ వర్ష సూచన ఉన్నందున అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహ,108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, 108 వాహన సిబ్బంది పెద్ది శ్రీనివాస్, బరిగె లక్ష ్మణ్ వడ్నాల అనిల్ కుమార్, అలుగొండ ప్రవీణ్, కుమ్మరవేని సాయికృష్ణ, గుగులోతు శ్రీకాంత్ నలికే నవీన్, పంతంగి మహెశ్, పంతం సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమాన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు జిల్లా మేజిస్ట్రేట్ జరిమాన విధించినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు.మండలానికి చెందిన 21 మంది వ్యక్తులను కోర్టు కానిస్టేబుల్ జీవన్, తిరుపతి లు సిరిసిల్ల రెండవ తరగతి మేజిస్ట్రేట్ జయశ్రీ ముందు మంగళవారం ప్రవేశ పెట్టగా జరిమాన విధించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## ఘనంగా ఫ్యాక్స్ వైస్ చేర్మెన్ జన్మదిన వేడుకలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిండు,నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని బిఆర్ఎస్ నేతలు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజబింకర్ రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, టౌన్ అధ్యక్షులు బండి జగన్,పాక్స్ డైరెక్టర్, మండల యాదవ సంఘం అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్,కేటీఆర్ సేన మండల అధ్యక్షులు నందగిరి భాస్కర్,జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్,యూత్ అధ్యక్షులు ఎగుర్ల కనకరాజు,నాయకులు నేరల్ల అనిల్ గౌడ్,దోర్నాల జయరాం రెడ్డి,క్యారం జగత్ కుమార్,జంగపెల్లి బిక్షపతి,ఒగ్గు లింగం,వెంగల రమేష్,రంగు ప్రసాద్,అబుభాకర్,పసుల దుర్గయ్య, వెంకట రంగం తదితరులు పాల్గొన్నారు..

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

### మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు

ముస్తాబాద్, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని మంగళవారం నాడు ఉదయం నుండి రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద మెయిన్ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత కావాలనే సృష్టిస్తున్నారని అది కూడా కొంతమందికే ఇస్తున్నారని ఆరోపించారు. పంట సాగు చేసి నెలరోజులైనా యూరియా గోధుమలలో అందుబాటులో లేకపోవడం వల్ల పంట దిగుబడి కి నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు,సకాలంలో యూరియా అందిస్తే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని తెలిపారు, ఇంత ధర్నా చేసిన అధికారపక్షం నాయకులు అధికారులు పట్టించు కోకపోవడం బాధాకరం అన్నారు,రైతులకు మద్దతు ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు శీలం స్వామి, మనోహర్, బీజేపీ నాయకుడు శ్రీనివాస్ రావు మద్దతు తెలుపగా ధర్నా విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘు, వ్యవసాయ అధికారి దుర్గరాజులు రైతుల వద్దకు చేరుకొని రేపటిలోగా యూరియా అందుబాటులో ఉంటుందని,యూరియా కొరత లేకుండా చూస్తామని అన్నారు

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

గంబీ, రావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారము విద్యార్థులతో హర్ ఘర్ తెలంగాణ ర్యాలీ నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ స్థానిక శివాజీ విగ్రహం నుండి అమరవీరుల స్థూపం వరకు కొనసాగింది. స్వతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులను అమరులైన వారిని స్మరించుకుంటూ నేటి భావితరాలకు వారి త్యాగాలను గుర్తు చేస్తూ జాతీయ భావాన్ని పెంపొందించుకునే విధంగా ర్యాలీని నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. మల్లారం సంతోష్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొక్కు దేవేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి నాగరాజుగౌడ్, మండల కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, పత్తి స్వామి, కల్వకుంట్ల కిషన్ రావు, ఆంజనేయులు, స్వామి, సర్వోత్తమ్, దేవేందర్ యాదవ్ లతోపాటు పలువురు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో క్రికెట్ పోటీలు

గంభీరావుపేట, ప్రభాతవార్త :గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రికెట్ పోటీలను మంగళవారం ప్రిన్సిపాల్ విజయలక్షి ్మ ప్రారంభించారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేసాయన్నారు. పోటీల ద్వారా వినయం అలవర్చడమే కాకుండా జీవిత భవిష్యత్తును మలుపు తిప్పడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోటీలలో పాల్గొని విజయం సాధించిన విజేతులకు బహుమతులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపక బృందం పాక ధర్మపురి, ఆంజనేయులు, శ్రవణ్, ఆదివిష్ణు బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మోతాదు మించి ఎరువులు వాడితే భూసారానికి తీవ్ర నష్టం!

! కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్రావుగంభీరావుపేట, ప్రభాతవార్త:అధిక మోతాదులో ఎరువులు వాడితే భూసారానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని కేడిసి సిబి చైర్మన్ కొండూరి రవీందర్రావు అన్నారు. మంగళవారము గంభీరావుపేట వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో క్విబ్ కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోతాదు మించి ఎరువులు వాడితే భూసారం దెబ్బతింటుందని తెలిపారు. భూసారం దెబ్బతినకుండా ఎరువుల వాడకాన్ని తగ్గించి అందుకు రైతులు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని కోరారు. క్విబ్ కో కు సంబందించిన సమాచార మాస పత్రికను ఈ సందర్భంగా విడుదల చేశారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో 90 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్ జెండా ఆవిష్కరణ చేసారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య హాజరై మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష ్యంగా దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో ఆవిర్భవించిందన్నారు.ఈ కార్ర్యమంలో సొల్లు సాయి, దొమ్మాటి శ్రీహరి,గండ్ల అనిల్, రామ్ చరణ్, సన,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ పౌరుల సమితి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు కర్నాల అనిల్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ముదిరాజ్ పౌరుల సమితి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడిగా కర్నాల అనిల్ కుమార్ నీ పౌరుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ నియమించినట్లు మంగళవారం తెలిపారు . ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఇట్టి నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మహేష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంజిత్ , నీల మధు కృతజ్ఞతలు తెలిపారు

# పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు జగిత్యాల జిల్లాలోని ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పెరేడ్ గ్రౌండ్లో పనులను పూర్తి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పనులను పోలీస్ పెరేడ్ గ్రౌండ్ పనులు పూర్తి చేయాలని స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్



అధికారి మధుసూదన్, జగిత్యాల డీఎస్పి రఘుచందర్, పిడి డీఆర్డిఏ రఘువరన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెప్తా

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పని చేస్తా**

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

సారంగాపూర్ ప్రభాతవార్త:



విమర్శలకు అభివృద్ధి తో సమాధానం చెప్తానని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు పేర్కొన్నారు నూతనంగా మంజూరైన 1597 నూతన తెల్ల రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంగళవారం రైతువేదికలో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణి చేశారుఅదే విదంగా మండలానికి చెందిన 44మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 17లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను,17మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ౖ పథకం ద్వారా మంజూరైన 17లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణి చేశారు మండల కేంద్రానికి చెందిన చెడిపెల్లి నర్సమ్మ దివ్యాంగురాలు కీ జిల్లా సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన 50వేల రూపాయల విలువగల చెక్కును అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు అయినాయి అని అన్నారు.మెడికల్ కాలేజీకి గత ప్రభుత్వం లోని పాత బకాయిలు 20 కోట్లు మంజూరు చేయించటం జరిగింది అని అన్నారుజగిత్యాల కు 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు అయ్యింది అన్నారు ..ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారుగ్రామ స్థాయిలోనే రోగాన్ని గుర్తించి చికిత్స చేయడమే ప్రభుత్వం ఉద్దేశం.అన్నారు. ప్రజలు పల్లె దవాఖాన సేవలు ఉపయోగించుకోవాలన్నారుపల్లె దవాఖాన లకు అదనంగా 3లక్షల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.2 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు అయినాయి అని అన్నారుఇంకా అభివృద్ధి పనులకు నిధులు తీసుక వచ్చే ప్రయత్నం చేస్తా అన్నారుఅర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇప్పిస్తా అని అన్నారు. దశాబ్ద కాలం తర్వాత నూతన రేషన్ కార్డులు మం జూరుతో సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యం.ఉంటుంది అన్నారుఉచిత బస్,కరెంట్,సన్న బియ్యం పంపిణీ చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.సీఎం సహాయ నిధి చెక్కులుతెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వములో 400 కోట్లు ఖర్చు చేస్తే,నేడు 1000 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ లు నరసింహ రెడ్డి,గురునాధంమల్లారెడ్డి,డీసీఎస్వఓ జితేందర్ రెడ్డి,ఎమ్మార్వో వహీదుద్దీన్ ఎంపీడీవో గంగాధర్,నాయకులు రాజేందర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,మనోహర్ రెడ్డి,సురేందర్,సుధాకర్ రావు,కొల శ్రీనివాస్, అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా డాగ్ స్క్వాడ్, బి డిటీమ్ ప్రత్యేక తనిఖీలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, రానున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ డిస్పోజల్ (బి డి) టీమ్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల మెట్ పల్లి లో ప్రధాన ప్రదేశాలు, కార్యాలయాలు, ప్రజా రవాణా కేంద్రాలు, సమావేశ ప్రాంగణాలు, ముఖ్య రహదారులు, వంతెనలు మరియు పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అనుమానాస్పద వాహనాలు, సంచులు, పార్సెల్లు, వదిలివేసిన ప్యాకేజీలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. భద్రతా ప్రమాణాల ప్రకారం ప్రతి ప్రాంతాన్ని సిస్టమేటిక్‌గా తనిఖీ చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడం జరుగుతోంది. ప్రజలు కూడా అపరిచిత




వస్తువులు లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా 100 నంబర్ కి సమాచారం ఇవ్వాలి అని ఎస్పి సూచించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, భద్రత గా జరిగేందుకు పోలీసులు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.

# శ్రీ లోకమాత పోచమ్మ 63వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాతనమైన శ్రీ లోకమాత పోచమ్మతల్లి దేవాలయంలో లోక కళ్యాణార్థం జరిపే 63వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 20 నుండి 22 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. మంగళవారం నాడు ఆలయంలో జగిత్యాల ఆర్డిఒ పులి మధుసూధన్ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం



ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఒ. పులి మధుసూధన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పురాతనమైన శ్రీ లోకమాత పోచమ్మతల్లి దేవాలయం ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని, శ్రీ లోకమాత పోచమ్మతల్లి పూర్వకాలం నుండి అంటే జగిత్యాల ఊరు పుట్టినప్పటి నుండి ఇక్కడ స్వయంభు వెలిసిన తల్లి జగిత్యాల ప్రజలను నిరంతరం కాపాడుతుందన్నారు. 1962 నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషదాయకమని, ఈ ప్రాంత ప్రజలందరు అన్ని రంగాలలో అభివృద్ధి కావాలని, పంటలు పరిపుష్టంగా పండాలని ఆకాంక్షి ంచారు.అందరిపై అమ్మవారి దయ ఉండాలని కోరుతూ ప్రతి యేడాది నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ యేడాది కూడా లోక కళ్యాణార్థంలో భాగంగా ఈ నెల 20 బుధవారం నుండి 22 శుక్రవారం వరకు 63వ వార్షికోత్సవం జరుపనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, నాగమల్ల మనోహర్, రేపల్లె హరికృష్ణ, డాక్టర్ రాజగోపాలచారి, జనగామ గంగాధర్, రాఘవచారి, వడ్లూరి హరి, అయిల చంద్రప్రకాశ్, ములస్తం శివకుమార్, ఆలయ పూజారి అంగడిమఠం చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి అడ్లూరిని కలిసిన నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం నేతలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.మంత్రి సానుకూలంగా స్పందించారాని అరుణ తెలిపారు.కార్యక్రమంలో సంఘం కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు సృజన, శంకరమ్మ, రమ, శిరీషా, శేఖర్ రెడ్డి, షౌకత్, తదితరులున్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు నిరసన సెగ

సారంగాపూర్ ప్రభాతవార్త :



మండలం కేంద్రం లో రైతు వేదిక ఆవరణలో మంగళవారం కళ్యాణలక్ష్మి ౖ చెక్కులు ,నూతన రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్‌సంజయ్ కుమార్ హాజరయ్యారు ఈ కార్యక్రమం లో సొంత పార్టీ నేతల నుంచే నిరసన సెగ తగిలింది. . ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రైతువేదికలో ఒరిజినల్ కాంగ్రెస్, డూప్లికేట్ కాంగ్రెస్ అంటూ నిరసన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే చుట్టూ ఉన్నవాళ్లు కాంగ్రెస్ వాళ్ళు అయితే కాంగ్రెస్ కండువాలు వేసుకోవాలి అని ఎమ్మెల్యే తో వారి అసహనం వ్యక్తం చేశారు , వారు బీఆరెస్ పార్టీ కార్యకర్తల లేక కాంగ్రెస్ కార్యకర్తల అని అన్నారు రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై గీత జోక్యం చేసుకొని సద్దు చెప్పడంతో రైతు వేదిక నుండి బయటికి వెళ్లిపోయారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్ర రామచంద్రారెడ్డి, యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆసాది హరీష్, మాజీ ఎంపీటీసీ ఎండి ఇబ్రహీం, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్,అప్ప స్వామి, భోగ గంగారం,ఆకుల రాజి రెడ్డి,కొక్కు గంగారం, గడ్డం మైపాల్ రెడ్డి, ముత్తునూరు సతీష్, పిట్టల శేఖర్, భూక్య శ్రీనివాస్, శివ గౌడ్,అరికెల్ల ప్రశాంత్, బేర మహేష్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ తహసీల్దార్ గా విధులు నిర్వహించి ధర్మపురి మండలానికి బదిలీ పై వెళ్తున్న తహసిల్దార్ శ్రీనివాస్ ను మంగళవారం రోజున తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు అరుణ్ కుమార్ ఇంచార్జ్ తాసిల్దారుగా భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ తహసీల్దార్ అరుణ్ కుమార్ గిర్ధవార్ భూమయ్య సీనియర్ సహాయకులు గంగారాం జూనియర్ సహాయకులు నిరంజన్ శీను గంగారాం జయ సుజాత రాజేందర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# వారంలోగా దళితుల భూసమస్య పరిష్కరించాలి

**అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం**

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**

తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల పరిధిలోని జూగుండ్లగోపాలపూర్ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆ గ్రామాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్, జిల్లా సర్వే,భూరికార్డులశాఖ సహాయ సంచాలకుని తో కలిసి సందర్శించి సమస్యత్మాకమైన 8 ఎకరాల స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గోపాలపూర్ గ్రామంలో ఒక రైతుకు,దళితులకు



మధ్య భూవివాదం చాలా ఏళ్ల గా కొనసాగుతున్నదని, 178 సర్వే నెంబర్ లో దళితులకు చెందిన 8 ఎకరాల భూమి రికార్డు ల్లో తప్పు మోఖాపై లేదని, ఆ భూములు ఆక్రమ ణలకు గురైనదని దళితులు ఆందోళన చెందు తున్నారన్నారు.దళితుల భూమివిషయం లో ఇరు గ్రామాల్లో రగులుతున్న భూసమస్యను పరిష్కరిం చాలనే ఉద్దేశంతోనే జిల్లా అధికార యంత్రాంగా న్ని ఇక్కడకు తీసుకు వచ్చినట్టు ఎమ్మెల్యే వివరించారు.ఆ 8 ఎకరాల కొలతలు, హద్దులు తేల్చాలని, ఇందుకోసం సత్వరమే భూ సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చాలా కాలంగా నలుగుతు న్న భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంద నే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, గన్నేరువరం తహసీల్దా ర్ జె.నరేందర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, రెడ్డిగాని రాజు, ఉప్పులేటి రాజు, ఉప్పులేటి సతీష్, బాలయ్య, హసన్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ వింగ్ కాలేజీలో మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ కార్ఖానగడ్డలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల (సైన్స్ వింగ్)లోని నూతన భవనంలో సౌకర్యాలు కల్పించి తరగతులు ప్రారంభించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారు లను ఆదేశించారు.మంగళవారం కళాశాలను కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న మౌలిక సదుపాయాలు,మరమ్మతు పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఉన్న స్క్రాప్ తొలగించాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలకు ఎటువంటి మరమ్మతులూ చేపట్టరాదని, వాటన్నింటినీ పూర్తిగా తొలగించాల న్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కోసం



ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15 లక్షలు విద్యార్థులకు టాయిలెట్స్, శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు, తరగతి గదుల్లో అత్యవసర మరమ్మతుల కోసం వినియోగించాలని అన్నారు. కళాశాలలో ఆరు తరగతులతో కూడిన నూతన భవన నిర్మాణం నాలుగేళ్ల క్రితం ఆగిపోయి నందున ఈ భవనాన్ని వినియోగంలోకి



తీసుకురావాలని సూచించారు.తరగతులు ప్రారం భించేందుకు అవసరమైన డోర్లు,కిటికీలు,బ్లాక్ బోర్డ్స్, ఫర్నిచర్, బెంచీలు తదితర అవసరాలు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. నూతన భవనంలో తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకటరమణాచారి ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**సమీక్ష సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం**

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనుల పురోగతిపై నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు,హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు, ఇళ్ల నిర్మాణాల ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల



నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టి వారి ఇళ్లను రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలన్నారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో ఇళ్లనిర్మాణాల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు తగు సూచనలు చేయాలన్నారు.బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవోలు వీవీ వరలక్ష్మి, జి.కృష్ణప్రసాద్ ,వి.సురేందర్ , డి.శ్రీనివాస్,కె.ప్రవీణ్,వై.శశికళ తోపాటు ఆయా మండలాల హౌసింగ్ ఏఈలు,అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో పాఠశాలలు పాల్గొనాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లాలోని అన్ని పాఠశాలలు పాల్గొనాలని, అన్ని పాఠశాలలో బుధవారం నుండి "బుధవారం బోధన" అమలు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయ నమోదు, బుధవారం బోధన, ఇంగ్లీష్ క్లబ్ తదితర అంశాలపై మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం తదితర వివరాలు స్వచ్ఛహరిత విద్యాలయయాప్ లో నమోదు చేయాలన్నారు. విద్యార్థులు అవలంబిస్తున్న హ్యాండ్‌వాష్ విధానం, విద్యార్థుల స్వీయఅభివృద్ధి,జీవన నైపుణ్యంలో ఇస్తున్న శిక్షణ తదితర వివరాలు నమోదు చేయాలనీ తెలిపారు.పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు,చేపట్టిన వివిధ కార్యక్రమాలు నమోదు చేయాలన్నారు.జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో కేంద్ర బృందం పరిశీలించి పాఠశాలలకు ర్యాంక్ ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్,తెలుగుతో పాటు సబ్జెక్టుల్లో మరింతగా రాణించేందుకు బుధవారం బోధన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలన్నారు.బోధనలో భాగంగా ప్రతి బుధవారం గంట పాటు ఏదైనా ఒక సబ్జెక్టు, లైబ్రరీలోని పుస్తకం,ఇంగ్లీష్ నాలెడ్జికి సంబంధించిన పుస్తకాలు వంటివి చదివించా లని సూచించారు.అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ క్లబ్బులు ఏర్పాటు చేసి ఆంగ్ల విద్య పై విద్యార్థులు పట్టు సాధించేలా చూడాలన్నారు. ప్రభుత్వ విద్యార్థులు ఇంగ్లీష్ సంబంధిత కాంపిటీషన్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ రివ్యూలు రాయించాలని తెలిపారు.తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వివరించాలని



అన్నారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్త వేణు ప్రసాద్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మండల విద్యాధికారులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ముఖ్యమంత్రిని కలిసిన నరేందర్‌రెడ్డి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నీ, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకు డు,వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థా పకుడు అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేం దర్‌రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రానికి అనేక పెట్టుబడులు,పరిశ్రమలు తీసుకురావడమే కాకుండా ఉపాధి అవకాశాలను మెరుగుపరు స్తూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆ ప్రకటనలో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆర్విన్ ట్రీ విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**




మాచిరాజు బాలసాహిత్య పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బడి పిల్లల కథల పోటీలలో ఆర్విన్ ట్రీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు వారి సృజనాత్మకతను ప్రతిబింబించే కథలు రాసి, న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు విజేతలకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఆదిత్య 9వ తరగతి విద్యార్థికి 300రూపాయల నగదు బహుమతి,సర్టిఫికెట్ గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు చిన్నారుల్లో సృజనాత్మకతను, రచనా ప్రతిభను వెలికి తీస్తాయన్నారు.సాహిత్యం పట్ల ఆసక్తిని పెంచుతాయని తెలిపారు.

## యూరియ కోసం రైతులు ఆందోళన చెందకండి

**వ్యవసాయ అధికారి రమ్యశ్రీ**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

చిగురుమామిడి మండల రైతులకు అవసరమైన యూరియ అందుబాటులో ఉండేలా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో, మండలంలోని ప్యాక్స్, డీసీఎంఎస్, ప్రైవేట్ డీలర్లు, మార్క్స్, ఎఫ్‌సీఓలు వంటి అన్ని అధికృత పంపిణీ కేంద్రాలకు సరఫరా సాగుతోంది. కావున సోషల్ మీడియా లో వచ్చే వార్తలు చూసి ఆందోళన చెందవద్దు. రైతులు భయంతో క్యూ కట్టాల్సిన అవసరం లేదు. భవిష్యత్‌లో కొరత వస్తుందని తప్పుగా అంచనా వేసి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసి నిల్వ పెట్టుకోకండి. మండలానికి గత ఏడాది వర్షా కాలం మొత్తం లో జరిగిన సరఫరా కన్నా ఇప్పటికే ఎక్కువ సరఫరా జరిగింది. ప్రభుత్వం యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ సరఫరాలో ముఖ్యంగా మన మండలానికి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటోంది. అందుచేత, రైతులు తమ పంటల అవసరాన్ని బట్టి మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని కోరుతున్నాం. ఈ విషయమై ఇదివరకు కూడా విన్నవించడం జరిగింది. ఈ వారం వర్ష సూచన ఉన్న కారణం గా రైతులు యూరియా కానీ పిచికారీ మందులు కానీ వాడరాదు. వర్షాలు తగ్గేంతవరకు పొలం లో కాలువల ద్వారా అధిక వర్షపు నీరు బయటకు పోయేలాగా కాలువలు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ తెలుపుతున్నారు. పూర్తి వివరాలకు రైతులు తమ క్లస్టర్ పరిధి వ్యవసాయ విస్తరణ అధికారిని గానీ వ్యవసాయ అధికారిని లేదా ప్యాక్స్, డీలర్, డీసీఎంఎస్ కేంద్రాలను సంప్రదించగలరని కోరుతున్నారు.

# రాత్రిపూట అలాయ్-బలాయ్.. పగలు ఆరోపణలు.. ప్రత్యరోపణలు..

**ఎఐటియుసి-ఐఎన్‌టియుసి కార్మిక సంఘాలపై.. సికాస కార్యదర్శి అశోక్ మండిపాటు..**

**మిల్‌టెంట్ పోరాటాలకు సిద్ధం కండి..**

**కార్మికులకు సికాస పిలుపు..**

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో నాటి నుండి నేటి వరకు సింగరేణి కార్మికులను ఆ సంఘాలైన ఎఐటి యుసి, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, టిబిజికెఎస్ సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై సింగరేణి కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని ఎఐటియుసి-ఐఎన్‌టియుసి గుర్తింపు పొందిన సంఘాల నాయకులు ఎర్రజెండాలను అడ్డుపెట్టుకుని ఆ సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, రెండు సంఘాలు కుమ్మక్కై రాత్రి వేళలో అలాయ్-బలాయ్‌లు తీసుకుంటూ, పగలు ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యరోపణలు చేసుకుంటూ కార్మికులను మభ్యపెడుతున్నారని వారు స్వలాభాలకు ఎవరికి అందినంతగా వారు దండుకుంటున్నారని ఇప్పటికైన సింగరేణి కార్మిక వర్గం కాంట్రాక్ట్ కార్మికులు మిల్‌టెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని.. సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కోల్‌బెల్ట్ ఏరియా కార్యదర్శి అశోక్ మంగళవారం పత్రిక విలేకరులకు పంపిన ఒక సుదీర్ఘలేఖలో పిలుపునిచ్చారు.

సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో నాయకులు శుష్క వాగ్దానాలు చేసి, కార్మికుల లోకాన్ని మభ్యపెట్టి కోల్‌బెల్ట్ ఏరియాలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకుని, అధికారంలోకి వచ్చిందని, 20మాసాల కాలంలో ఇంత వరకు కార్మికులకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని సికాస కార్యదర్శి అశోక్ తన లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో సర్కారు సంఘంగా ఐఎన్‌టియుసి ఎర్రజెండా పోరాటాల సంఘంగా, ఏఐటియుసి పోటీలు పడి కార్మికులకు ఎన్నో వాగ్దానాలు చేసి, ఈరోజు వరకు కార్మికులకు ఆదాయపన్ను రద్దుచేయలేకపోయారని ఆయన దుయ్యబట్టారు. కార్మికులకు ఈరోజు వరకు సొంతింటి కళ నేరువేరుస్తామని సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుని, కొత్త గనులు తీసుకువస్తామని, కార్మికులకు విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరుస్తామని, అనారోగ్యంతో అన్‌ఫిట్ అయ్యే మైనింగ్, టెక్నికల్ స్టాఫ్, ట్రాక్‌మెన్లకు వేతనం క్యాటగిరి నష్టం జరగకుండా సర్ఫేస్‌లో సూటేబుల్ జాబ్స్ ఇస్తామని, కాంట్రాక్ట్ కార్మికులకు ఐఫవర్ కమిటీ వేతనాలు ఇప్పించి, ఉద్యోగభద్రత కల్పిస్తామని ఎన్నో వాగ్దానాలను చేసిన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి సంఘాలు ఎన్నికలలో గెలిచాక యాజమాన్యంతో కుమ్మక్కైన రెండు సంఘాల నాయకులు కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ, నీకు ఇది.. నాకు అది.. అని అవినీతి వాటాదారులుగా, తోడు దొంగలుగా మారారని సికాస నేత అశోక్ రెండు సంఘాలపై తీవ్రంగా ఆరోపించారు. రెండు కార్మిక సంఘాల నాయకులు కార్మికులను మోసం చేస్తూ, సింగరేణి వ్యాప్తంగా భజనపరులను వారికి అనుచరులను ఏర్పాటు చేసుకుని, అవసరాలు కల్పించి కార్మిక వర్గాన్ని పీల్చి, పిప్పి చేస్తున్నారని అన్నారు. నాయకుల అవినీతి అరచకాలను ప్రోత్సాహిస్తూ కొంతమంది అధికారులు గనుల స్థాయి, ఆ ఏరియాస్థాయి నుండి కార్పోరేట్ స్థాయి వరకు తామేమి తక్కువ కాదని, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, సింగరేణి సంస్థకు ద్రోహం చేస్తున్నారని సికాస నేత లేఖలో పేర్కొన్నారు. సింగరేణిలో గతంలో కంటే నేడు అధికారుల విచ్చలవిడితనం దోపిడి, పీడన పెట్రేగిపోయి, తారాస్థాయికి చేరుకుందని, అధికారులు, అధికార పార్టీ నాయకులు మంత్రులకు చేతి రుమాళ్లుగా, వాళ్లకు చపరాసులగా వ్యవహరిస్తూ కార్మిక లోకానికి ఉపయోగం లేని విదేశీ పర్యాటనలు, పారిశ్రామిక టూర్‌లు, సభలు, సమావేశాలు అంటూ సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయల భారాన్ని మోపుతున్నారని సికాస నేత తన లేఖలో మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెందిన కొత్త బొగ్గు గనులను తీసుకువచ్చే యోచన మానీ, యాజమాన్యం, పాలకులు యాక్షన్‌లో పాల్గొంటూ ప్రభుత్వరంగ సంస్థ సింగరేణికి పరోక్షంగా నష్టంచేస్తూ పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే కేంద్ర ప్రభుత్వ రంగ ఎత్తుగడులకు దొడ్డిదారిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుండగా ఏఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులు యాక్షన్‌లో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి సిబ్బంది అంటూ అదేదో ఘనమైన చరిత్రగా కార్మికులను మభ్యపెడుతున్నారని సికాస నేత తీవ్రంగా లేఖలో దుయ్యబట్టారు. ఇప్పుడు సింగరేణి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, కార్మికుల రక్తానికి రుచిమరిగి, ఎఐటియుసి-ఐఎన్‌టియుసి దళారిల నేతలు మరో రెండేళ్ల కార్మికుల రక్తమాంసాలను పీల్చేందుకు మెమో రాండలు, డిమాండ్‌లు, పోరాటాలు అంటూ మోసపూరిత ఎత్తుగడులతో కార్మికుల వద్దకు వచ్చి ముసలి కన్నీరు కారుస్తున్న తోడు దొంగలైన రెండు సంఘాల దొంగ నాయకులను సింగరేణి కార్మికులు నిలదీస్తూ, తరిమికొట్టాలని సికాస నేత అశోక్ తన లేఖలో కార్మికులకు పిలుపునిచ్చారు.

కోల్‌బెల్ట్ ఏరియాలో ఎంపిలు పార్లమెంట్‌లో కార్మికుల ఆదాయపన్ను రద్దుకై క్రీయశీల పోరాటం చేపట్టకుండా అంటిముట్టనట్టు వ్యవహరించడాన్ని కార్మికులు పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకోసం ఉద్యమాలు చేయాలని సికాస నేత లేఖలో పేర్కొన్నారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం సింగరేణి సంస్థ ద్వారా పరిరక్షణ, మెడికల్ బోర్డు అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికున్ని అన్‌ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, జూలై 30,31 తేదిలలో జరిగిన రిఫరల్‌కు చెందిన రీ మెడికల్ వచ్చిన ప్రతి ఒక్కరిని అన్‌ఫిట్ చేసి, వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని సికాస నేత అశోక్ తన లేఖలో సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# హుజూరాబాద్ వార్త



## ఆర్టీసీ డ్రైవర్ల పరుగు పందెం..

**ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం..**

**సినిమా స్టంట్‌లను మరిపించిన వింత సంఘటన..**



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (ఆర్టీసీ) అంటేనే పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో గౌరవం. ఎర్రబస్సు అంటే ప్రజలకు నేస్తం.. అలాంటిది ప్రజల ప్రాణాలను ఆర్టీసీ డ్రైవరన్నలు వారి గుండెల్లో పెట్టుకుని గమ్యాన్ని చేరుస్తారన్న నమ్మకం ప్రయాణికుల్లో బలంగా ఉంటుంది. అలాంటిది రోడ్ల మీద నిత్యం సైకిల్‌మోటర్‌లు, కార్లు ఓవర్‌టెక్ చేసుకుంటూ ముందుకు దూసుకుపోవడం సర్వసాధారణంగా చూస్తుంటాం. ఇక్కడ అలా కాదు.. ఆర్టీసీ డ్రైవర్‌లే ఎదో బడి పిల్లలకు పరుగుపందెం పెట్టిన విధంగా హుజురాబాద్ డిపోకు చెందిన ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్‌లు జమ్మికుంట ఆర్టీసీ బస్టాండ్ నుండి ఒకరి తర్వాత ఒకరు ఏకకాలంలో హుజురాబాద్‌కు బయలుదేరారు. అసలే వర్షకాలం మూడు రోజులుగా ఎడతెరపిలేని వర్షంలేని కురుస్తుంది. కాలు వేస్తే. జారిపోతుంది అలాంటి సమయంలో ఆ ఆర్టీసీ డ్రైవర్‌లు ఒకరు ఒకరు బస్సు ఓవర్‌టెక్ చేస్తూ ముగ్గురు డ్రైవర్‌లు, మూడు బస్సులను ఓవర్‌టెక్ చేస్తూ ప్రయాణికుల ప్రాణాలను గాలికి వదిలేసి సినిమా స్టంట్‌లను తలపించేలా పోటాపోటిగా ఓవర్‌టెక్ చేయడం మూడు బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ముచ్చటెమలు పట్టగా, దారిన పోయే ప్రజలకు ఈ సంఘటన తీవ్ర భయాందోళనకు గురిచేసింది. జరుగుతున్న ఈ సంఘటనను ఒక వ్యక్తి వీడియో తీసి, సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్రంగా వైరల్ అవుతుంది. జమ్మికుంట పట్టణం దాటిన తర్వాత ముగ్గురు డ్రైవర్‌లు మూడు బస్సులను సినిమాలో మాధిరిగా డ్రైవింగ్ చేస్తూ ఒకరిని ఒకరు ఓవర్‌టెక్ చేస్తుండడంతో ప్రయాణికులు భయాబ్రాంతులకు గురైనట్లు పలువురు ప్రయాణికులు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్‌లకు ఇంత నిర్లక్ష్యపు డ్రైవింగ్ మంచిదికాదని, వారి వృత్తిరిత్య వారి ప్రాణాలకు, ఆర్టీసీ సంస్థను నమ్ముకుని ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఎంతమాత్రం మంచిదికాదని పలువురు తీవ్రంగా వమర్శిస్తున్నారు. జరిగిన సంఘటనపై జిల్లా అధికారులు, స్థానిక ఆర్టీసీ అధికారులు విచారణ జరిపి, వారిపై చర్యలు తీసుకోవాలని వారికి శిక్షణ ఇవ్వాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. డ్రైవర్‌ల నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై ఉన్నతాధికారుల నిఘా లేకపోవడం, వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వారు తీరు మార్చుకోవాలని జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు.. అక్రమ వసూళ్లుకు పాల్పడితే..

**విద్యాసంస్థలను ముట్టడిస్తాం..**

**బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని**



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రారంభమై రెండు మాసాలు గడుస్తున్నప్పటికి ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమ వసూళ్లపై జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టిగానీ, మండల విద్యాశాఖ అధికారుల దృష్టి లేకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అంది నంతగా విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకు తింటున్నారని, అలాంటిదే కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారిత్య అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాయని జమ్మికుంట పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొలకాని రాజు తీవ్రంగా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంపై అగ్రహం వ్యక్తం చేసారు. మంగళవారం పట్టణంలోని విద్యోదయ ప్రైవేట్ పాఠశాలలో గతంలో చదువు పూర్తి చేసిన విద్యార్థి గత రెండు మాసాలుగా టిసి కోసం దరఖాస్తు చేసుకుని, పాఠశాల చుట్టూ తిరుగుతున్న పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి రెండు వేల రూపాయలు కడితేనే టిసి ఇవ్వడం జరుగు తుందని మొండికేయడంతో విద్యార్థి తండ్రి ఎడ్ల శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో బిజెపి ఎబివిపి నాయకులతో కలిసి వచ్చి పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేసారు. విద్యార్థి తండ్రి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు చెల్లించవల్సిన అన్ని ఫీజులు చెల్లించానని, పై చదువులు చదివించడానికి నా వద్ద ఆర్థిక స్థోమత లేకపోవడంతో నా కొడుకును ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసానని, టిసికోసం పాఠశాల చుట్టూ తిరుగుతున్న రెండు వేల రూపాయలు ఇస్తేనే టిసి ఇస్తామని ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యార్థి తండ్రి వాపోయారు. ఈ సంఘటనను బిజెపి నాయకులు కొలకాని రాజు దృష్టికి తీసుకువెళ్లానని టిసి లేకపోవడంతో నా కొడుకు బడికి పోలేకపోతున్నాడని, చెప్పడంతో పాఠశాల వద్దకు వెళ్లగా రెండు వేలు రూపాయలు టిసికి కట్టాలని దానికి రషీద్ ఇవ్వడం జరగదని, ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి తేల్చిచెప్పడంతో జరిగిన సంఘటనను మండల విద్యాధికారి హేమలతకు ఫోన్‌లో సంప్రదించి, జరిగిన సంఘటన వివరాలు వివరించినట్లు ఆయన తెలిపారు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మండల విధ్యాధికారి హేమలత తెలుపడంతో వెంటనే బిజెపి నేత కొలకాని రాజు లిఖిత పూర్వకంగా కరీంనగర్ జిల్లా విద్యాదికారికి, మండల విధ్యాధికారికి ఫిర్యాదు చేసారు. జమ్మికుంట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టా రాజ్యంగా ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని బిజెపి నేత రాజు ఆవేదన వ్యక్తం చేసారు. జమ్మికుంట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు వారి పాఠశాలల్లోనే స్కూల్ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, షూస్, టై, బెల్ట్, బ్యాడ్జిలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రైవేట్ బుక్స్ యాజమాన్యాలతో కుమ్మక్కై ఆ పాఠశాల యాజమాన్యం రాసిన స్లిప్ పట్టుకుని ఫలానా బుక్‌స్టాల్‌కు పోతేనే ఇస్తారని పంపడం దుకాణందారులతో పర్సంటేజీలు దండుకోవడం జరుగుతుందని బిజెపి నేత రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల దోపిడిపై విచారణ జరపాలని బిజెపి నేత కొలకాని రాజు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి యూవమోర్చా అధికార ప్రతినిధి కైలసకోటి గణేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఇటుకల స్వరూప, రాకేష్ ఠాకూర్, మేడిపల్లి మహేష్, సిర్యాల విజయ్, మ్యాదరి శంకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికమని జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ అరెస్టు ఈసీ, బిజెపిల కుమ్మక్కుకు మరో సాక్ష్యం అని మండిపడ్డారు. ఇండియా కూటమికి చెందిన 300 మందికి పైగా ఎంపీలు చేపట్టిన నిరసనలు పోలీసులు అడ్డుకోవడం చాలా హీనమైన చర్య అని, మీ అరెస్టులు ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు.

## కనీస వేతనాల జీవోను సవరించాలి

**రూ.26వేల కనీస వేతనం నిర్ణయించాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కనీస వేతనాల సవరిస్తూ 2021లో విడుదల చేసిన 5 ప్రిలిమినరీ జీతాలను యదాతథంగా వెంటనే గెజిట్ చేయాలని, కనీస వేతనాల సలహా మండలి సిఫారసులు అమలు కాకుండా కేబినెట్ సబ్ కమిటీ చేస్తున్న కాలయాపనకు స్వస్తి చెప్పాలని, కనీస వేతనాల పెంపుదలకు సుప్రీం కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీనివాస్‌కు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత పదేళ్లలో 4 కనీస వేతనాల సలహా మండలిని ఏర్పాటు చేశారని, రాష్ట్రంలో ఉన్న 73 షెడ్యూల్ ఎంప్లాయిస్ జీవోలలో కనీస వేతనాల నిర్ణయం సవరణల గురించి ప్రభుత్వానికి పలుసార్లు సిఫారసులు కూడా వేసిందని తెలిపారు. గత ప్రభుత్వం ఆ సిఫారసులను బుట్టదాఖలు చేసిందని, 2016 నుండి 2021 వరకు సాగిన కమిషన్ వేతనాల సలహా మండలి, 2021 సంవత్సరం జనవరిలో 5 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లను జీవో నెంబర్ 21.22,22,25 జీవోలు జారీ చేశారని, కానీ వాటిని గెజిట్ చేయకుండా పెండిరగ్‌లోనే ఉంచారని తెలిపారు.తదుపరి మరో 12 ఎంప్లాయిమెంట్లను కార్మికశాఖ ద్వారా ప్రభుత్వానికి పంపినప్పటికీ 73 షెడ్యూల్లో కానీ షెడ్యూల్స్ కమిషనర్ కార్యాలయాలలోనే తొక్కి పెట్టారని, షెడ్యూల్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు జారీ చేసిన జీవోలను గెజిట్ చేయకపోవడం వల్ల ప్రతి నెల రూ.6 వేల కోట్లు నష్టపోతున్నారని,ఇలా కార్మికులు శ్రమదోపిడీకి గురువుతున్నారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక చర్యను విడనాడి, కనీస వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాసహాయ కార్యదర్శులు జి.జ్యోతి, సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీసభ్యులుఎండి.ఖాజా,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వకీల్‌పల్లి గనిలో మల్టీ డిపార్ట్మెంట్ కమిటీపై సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం బి.వెంకటయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో 202526 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల తెలిపిన విషయాలను గమనంలో ఉంచుకొని మున్ముందు ఉన్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం కోసం ఉద్యోగులు భాధ్యత నెరిగి భూగర్భ గనుల్లో ఉన్న అన్ని డిపార్ట్మెంట్స్ లో పనులు చేసేందుకు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఎస్‌ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జీగురు రవీందర్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, గని మేనేజర్ రవికిరణ్, రక్షణ అధికారి రామ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంకేమాధికారి నరేష్, ఫిట్ సెక్రెటరీ బొంత రాజు, వకీల్ పల్లి గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

**జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

202526 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా లిజిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ,లి జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కదాసీ సిసిర, మేడిపల్లి గ్రామానికి చెందిన దొబ్బిలల అద్విత్ కుమార్ లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి, ఈడిఎస్‌సి కార్పొరేషన్ కే.నరేందర్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## నాయకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాజకీయ నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు అన్నారు మండలంలోని మడిపల్లి, పాత మడిపల్లి, ఆశన్నపల్లి, గ్రామాలలో అభివృద్ధి పనులకు మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో నూతన సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పది సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద తరుగు పేరా దోపిడీ చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక రెండు లక్షల లోపు రుణమాఫీ జరిగిందని అన్నారు.రుణమాఫీ విషయములో ఏమైనా అనుమానాలు ఉంటే మీ మీ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో రుణమాఫీ రైతుల పేర్లు, ఎంత రుణమాఫీ జరిగిన విషయాన్ని గోడ ప్రతులు అంటించడం జరిగింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటుతో ఏ గ్రామానికి వెళ్లిన సుమారు 95 గ్రామ ప్రజలకు కరెంటుబిల్లు రావడం లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజాన వేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ రాం చందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లుమాజీ సర్పంచ్లు,ఎంపిటిసిలు ఆయా గ్రామాల కార్యదర్శులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 21 లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆగస్టు 21 లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో నాలుగు నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో అర్హులైన మైనార్టీలు(ముస్లిం,క్రిస్టియన్,సిక్కుబౌద్దులు ,జైనులు పార్సీ కులు) నుండి వివిధ కోర్సులలో నాలుగు నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సు ను అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో ఆగస్టు 21,2025 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు జత పరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెద్దపల్లి వార్త

## బీఎస్పీని గెలిపించేందుకు గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

**బీఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్**

**పెద్దపల్లిలో జిల్లా సమీక్ష సమావేశం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ ని గెలిపించేందుకు గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్ పిలుపునిచ్చారు. బీఎస్పీ జిల్లా సమీక్ష సమావేశం పెద్దపల్లిలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పేగ నరేష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలో బీఎస్పీ పార్టీ పరిస్థితులను అసెంబ్లీ, సెక్టార్, బూత్ స్థాయి కమిటీల రిపోర్ట్‌ను పరిశీలించారు. కమిటీలు లేని ప్రాంతంలో కార్యకర్తలను సమావేశపరిచి, కమిటీలను నియమించాలని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేయడంలో, వరి సన్నపు రకాలు బోనస్ ఇస్తామన్న హామీని పూర్తిగా మర్చిపోయిందని అన్నారు. అదేవిధంగా మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడంలో మోసం చేస్తూ బిసి సమాజాన్ని మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని కపటప్రేమ వొలకబోస్తుందని అన్నారు. బహుజనులు రాజకీయ అధికారాన్ని సాధించుకొనుటకు ఓటు హక్కును ఉపయోగించు కోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, రామగుండం అసెంబ్లీ ఇన్‌ఛార్జి జింక ఉదయ్, అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, నాయకులు జనగామ అంజయ్య, పల్లికొండ శ్రీకాంత్ తదితరులున్నారు.

## లారీ యాజమానుల సమస్యల పరిష్కారానికి కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం లారీ యాజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. రామగుండం లారీ యాజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై స్వర్గస్తులైన నలుగురు లారీ యజమానుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున డెత్ రిలీఫ్ ఫండ్ పంపిణీ చేశారు. అనంతరం లారీ యార్డులోని డీజిల్ బంక్‌ను తిరిగి ప్రారంభించి, యజమానులకు మళ్లీ అందుబాటులోకి తెచ్చారు. లారీ యజమానులకు ప్రయోజనం కలిగించే విధంగా టైర్లపై 50శాతం క్రెడిట్ సదుపాయం ప్రారంభించారు. ఆర్‌ఎఫ్‌సిఎల్, బొగ్గు లోడిరగ్ అంశాలపై చర్చించారు. లారీ యజమానులకు సంబంధిత లోడిరగ్ సమస్యలు, కాంట్రాక్టులు, రేట్లపై సమగ్ర చర్చ నిర్వహించారు. యార్డు ముందు భాగంలోని కందుకాన్ని పూడ్చివేయడం, ఇతర సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చ జరిపారు.

# చొప్పదండి వార్త



## ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు

**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రభుత్వం అందించే వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన అన్నారు ఈ మేరకు చొప్పదండి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యం మహిళ కార్యక్రమంలో భాగంగా నగునూరులోని ప్రతిమ వైద్య విజ్ఞాన కళాశాల సహకారంతో నిర్వహించిన వైద్య ఆరోగ్య పరీక్షలలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం లో మంచి వైద్యులు ఉన్నారని ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మహిళలు అన్ని రకాల వైద్య సేవలను పొందవచ్చని తెలిపారు అన్ని రకాల పరీక్షలను కూడా నిర్వహిస్తారని అన్నారు ప్రతిమ వైద్య విజ్ఞాన కళాశాల మొబైల్ ఎక్రే ఈసీజీ 2 డి ఈకో లాంటి పరీక్షలకు వాహనాన్ని పంపించడం అభినందనీయమని అన్నారు మహిళలు ప్రసూతి సేవలను కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో పొందాలని అన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు ఆసుపత్రికి వచ్చిన వారికి సూచించారు అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండాలంటే తప్పకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు నీటి నిలువలు లేకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ రావు సిహెచ్ఓ మర్రి వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి జాకీర్ హుస్సేన్ నారాయణరెడ్డి రఘునందన్ ఏఎన్ఎం నల్లల పుష్పలత ఆశ వర్కర్లు వనజ శ్రీలత సుజాత తదితరులు పాల్గొన్నారు

## మల్యాల లో ఘనంగా తిరంగా ర్యాలీ

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో మంగళవారం హర్ గర్ తి రంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా త్రివర్ణ పత కాలతో యువకులు, విద్యార్థులు, పలువురు నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని స్థానిక బ్లాక్ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు త్రివర్ణ పత కాలతో భారీ ర్యాలీ నిర్వహించారు, అంతేకాకుండా భారీ త్రివర్ణ పత్నాక తో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది, జాతి సమైక్యతకు ప్రతీకగా నిలిచే జాతీయ జెండాను గౌరవించి ప్రతి ఒక్కరు వాలంటీర్ గా మారి సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు తో పాటు పలువురు నాయకులు పార్టీ శ్రేణులు, విద్యార్థులు పాల్గొన్నారు

## దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.

### ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు . విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్.



**చొప్పదండి ప్రభాతవార్త,** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చొప్పదండి మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శ్వేతఅరుణ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని,కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామా రపు వెంకటేష్, మండల నాయకులు ఆశిష్, దినేష్, ప్రణయ్, సాయి కుమార్ పాల్గొన్నారు.

## భక్తురాలు పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

మల్యాల, ప్రభాతవార్త




ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధికి మంగళ వారం దర్శనం నిమిత్తం వచ్చిన ఓ భక్తురాలు తన వెంట తెచ్చుకున్న సెల్ ఫోన్ పోగొట్టుకుంది, ఈ మేరకు భక్తురాలు అవుట్ పోస్ట్ పోలీసులకు తెలపడంతో, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ వెంటనే సెల్ ఫోన్ గురించి ఆరా తీశారు, కాగా అక్కడే పని చేస్తున్న స్వీపర్ లక్ష్మి మ్రకి సెల్ ఫోన్ దొరకగా ఆమె పోలీసులకు అందజేసింది, దీంతో భక్తురాలు మరిపల్లి రోషినికి అట్టి సెల్ ఫోన్ ను అందజేసినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు,

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట కాలంలోనే ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని, స్వాతంత్రం కోసం ఉద్యమాలు చేపట్టిందన్నారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటై విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపేల్లి రోహిత్, మండల నాయకులు గణేష్, శ్రీకాంత్, మణికంఠ, రవి, కిరణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రత్నసాగర్ లో నవోదయ కోచింగ్

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని కేడీసీసీ బ్యాంకు పైన రత్నసాగర్ నవోదయ కోచింగ్ సెంటర్లో నవోదయ కోచింగ్ సెంటర్ రెండో బ్యాచ్ అడ్మిషన్లను ఆహ్వానిస్తున్నట్లు రత్నసాగర్ నవోదయ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు భక్తసాగర్ డైరెక్టర్ సంభోజి శేఖర్ తెలిపారు మొదటి బ్యాచ్ క్లాసులు ప్రారంభం అయ్యాయని రెండో బ్యాచ్ ప్రారంభం కానుందని నవోదయ కు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణను అందిస్తున్నామని తెలిపారు 2024 25 విద్యా సంవత్సరంలో తమ నవోదయ ఐఐటి కోచింగ్ సెంటర్ నుండి రెండు అడ్మిషన్లను ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే సాధించామని తెలిపారు విద్యార్థులకు అన్ని బోధనా అంశాలలో విజ్ఞానాన్ని పెంపు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు ఈ అవకాశాన్ని విని యోగించు కోవాలని కోరారు హాస్టల్ వసతి కూడా కల్పించినట్లు పేర్కొన్నారు

## అనాధ ఆశ్రమంలో విశ్రాంత ఎంపీడీవో మృతి



**రామడుగు ప్రభాతవార్త,** మండల పరిధిలోని వెలిచాల గ్రామంలోని స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమంలో విశ్రాంత ఎంపీడీవో తీగల శంకర్ మృతిచెందగా పలు ఎంపీడీవోలు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు గత కొద్ది రోజుల కిందట రామడుగు పోలీసులకు బస్టాండ్ లో ఒక వృద్ధుడు కనిపించగా ఆయనను స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమంలో చేర్పించారు ఈ నేపథ్యంలో ఆయన సోమవారం మృతి చెందారు గతంలో మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండలంలో ఆయన ఎంపీడీవోగా పదవి బాధ్యతలను చేసినట్లు గుర్తించినారు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు మేరు శ్రీధర్ వేణుగోపాల్, విజయ్ కుమార్ రాజేశ్వరి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ నర్సింగరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

## ఏపీఎం లకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాత వార్త,



ఏపీఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మట్టెల సంపత్తు బదిలీపై వెళ్లిన జి నర్మద లను ఘనంగా సన్మానించారు ఈ మేరకు మంగళవారం నవభారతి మండల సమైక్య ఆధ్వర్యంలో ఏపీఎంగా పదవి బాధ్యతలను నిర్వహించి కరీంనగర్ కు బదిలీపై వెళ్లిన నర్మద కు ఘనంగా వీడ్కోలు పలుకగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన మట్టెల సంపత్ కు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రాగుల సౌమ్య వివోఏలు సీసీలు బత్తుల చంద్రనారాయణ మాచర్ల లక్ష్మణ్ మాచర్ల శ్రీనివాస్ పెరుమండ్ల పరశురాములు పలువురు మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు

## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన చెన్నాం రవి (29) అనే యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. జమ్మికుంట బ్రాస్ బ్యాండ్ లో కూలి పని చేసేవాడని, ఏదో కారణం వలన మడిపల్లి గ్రామ సమీపంలో గల రైలు పట్టాలపై ఏదో రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయి ఉంటాడని తెలిపారు. మృతునికి వివాహం కాలేదని, మృతుని మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుని తల్లి మధునమ్మ అన్న ప్రశాంత్ వచ్చి చూసి గుర్తు పట్టినట్టు తెలిపారు. శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంటకు తరలించి మార్చురిలో భద్రపరిచి కేసును రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యూరియా కోసం రోడెక్కిన బీఆర్ఎస్ నాయకులు

-ధర్నాలు, రాస్తా రోకోలు

-యూరియా ఉందని అధికారులు చెప్పుతున్నారే తప్ప

-అందుబాటులోకి తీసుకురావడం లేదు

-బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్

రుద్రంగి ప్రభాత వార్త:

యూరియా కోసం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు.వరి నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న యూరియా అందక రైతులు గోస పడుతున్నారని, సిరిసిల్ల కేంద్రంలోని గోదాంలో యూరియా ఉందని అధికారులుచెప్పుతున్నారే తప్ప అందుబాటులోకి తీసుకురావడం లేదని రైతులకు సరిపడ యూరియా అందజేయాలని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ అన్నారు. వేములవానియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జు చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు ఆదేశాల మేరకు మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో యూరియా కొరతపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్పార్టీ నాయకులు కమలాకర్ కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారి నంది వాగు వద్ద బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించితాసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్లో కొన్ని చోట్లతివృష్టి, మరికొన్ని చోట్ల అనావృష్టితో అంతంమాత్రంగా కురిసిన వర్షాలతో రైతులు వరి పంటలు వేసినప్పటికి రైతాంగానికిసరిపడ యూరియాను అందించడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగంవిఫల మయ్యారని బాహటంగా విర్శిస్తున్నారు. వరి నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న రైతులకు అవసరమైన యూరియా దొరకడం లేదన్నారు. ఎరువుల షాపుల వద్ద, సొసైటీల వద్ద 20 రోజుల నుండి రైతులుయూరియా కోసం రాత్రింబవళ్లు ఎదురుచూస్తూ పడిగాపులు కాస్తున్న



అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రైతులకు ఒక్కరికి ఒక ఆధార్ కార్డుపై ఒకటే యూరియా బస్తాఇవ్వడంతో వ్యవసాయ పనులను వదులుకొని గంటల కొద్దీ షాపు ముందు బారులు తీరుతున్నారన్నారు. అవికూడా అందకా రైతులు వెనుదిరుగుతున్నారన్నారు. ప్రస్తుతం 230 బస్తాలు వస్తేవాటి కోసం రైతు వేదిక వద్ద రైతులు ఎగబడుతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో యూరియా, ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగలేదన్నారు. గోదాంలో నిల్వ ఉంచియూరియాను గ్రామాలకు తీసుకువచ్చి రైతులకు అందజేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ను కోరారు. రైతుల పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకుబీఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్, మంచే రాజేశం, కంటె రెడ్డి, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, నాయిని రాజేశం, దుబ్బ రవి,అల్లూరి గంగారెడ్డి, రాదాసు లక్ష ్మణ్, బోయిని చంద్రయ్య, అంబటి రాములు, మేకల శ్రీధర్, గొల్లెం నర్సి ంగ్, గెంటె ప్రశాంత్, పెద్దులు, గంగారెడ్డి, గంగాధర్, నరేష్, బాబా, వెంకటిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు

## రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.5,00,116 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు జగిత్యాల జిల్లాకు చెందిన ముస్కు కార్తీక్ రెడ్డి సుష్మ దంపతులు రూ.5,00,116 విరాళం మంగళవారం అందజేశారు. వారి పిల్లలు ఆరుష్, కియాన్‌ల పేరు మీద ఈ విరాళం అందించారు. ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈఓ రాధాబాయికి ఈ విరాళం చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రొటోకాల్ ఏఈఓ జీ.అశోక్ కుమార్, పర్యవేక్షకుడు జీ.శ్రీనివాస్ శర్మ, ప్రొటోకాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ తదితరులున్నారు.

## బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెట్టిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఓడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## యూరియా కోసం రోడ్డుఎక్కిన నాయకులు

వడ్లకు బోనస్ అందించరా..

ప్రభాతవార్త కొనరావుపేట:



రైతు ప్రభుత్వమని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా లేక ఇబ్బంది పడితే పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు మంగళవారం మండలంలోని మల్కాపేట గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు రైతులకు యూరియా సన్నం వడ్లకు బోనస్ అందించడం లేదంటూ సుమారు రెండు గంటల పాటు రోడ్డుపైనే బైఠాయించారు వెంటనే రైతులకు సకాలంలో యూరియా బోనస్ అందించాలని వారు బైఠాయించగా ఏఎస్ఐ తిరుమల్ అక్కడికి చేరుకొని పై అధికారులతో మాట్లాడి సకాలంలో యూరియా అందిస్తామని మాట ఇవ్వడంతో వారు విరమించారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని ఎన్నికల ముందు రైతు ప్రభుత్వం అని చెప్పుకొని నేడు రైతులకు రబీలో విక్రయించిన ధాన్యానికి భువనసందించి ప్రతి రైతుకు యూరి అందించేలా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ మాజీ సర్పంచుల గోపు పరశురాములు బిఆర్ఎస్ మండల నాయకులు జిల్లా నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల విలవిల

-గంటల తరబడి నిలబడితే ఒక్కొక్కరికి ఒకటే బస్తా

-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

రుద్రంగి ప్రభాత వార్త:

యూరియా తిప్పలు రైతులకు తప్పడం లేదు, గంటల తరబడి నిలబడితే ఒక్కొక్కరికి ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఆరు, ఏడు ఎకరాలు ఉన్న ఒకటే బస్తా ఇస్తున్నారని, ఒక బస్తాతో ఏమి చేయాలని అధికారులతో రైతులు గొడవకు దిగారు. ఈ సంఘటన మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. యూరియా పంపిణి స్థానిక రైతు వేదికలో జరుగగా రైతులు బారిగా బారులు తీరారు. మూడు రోజుల నుండి యూరియా కోసం తిప్పల పడుతున్నామని, వరి నాటు వేసి నెల రోజులు గడుస్తున్న యూరియా మాత్రం దొరకడం లేదంటూ అధికారులను నిలదీసారు. చివరికి పోలీసుల సహకారంతో యూరియా పంపిణి చేసారు. ఇదిలా ఉండగా ఒక బస్తా మాత్రమే ఇచ్చి 5 బస్తాలు ఇచ్చినట్టు మేసేజ్ లు వస్తున్నాయని పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేసారు.

వేములవాడ వార్త

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

-పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్

చందుర్తి ఆగస్టు 12: ప్రభాతవార్త:



సిపిఎస్ ను రద్దు చేయాలనిప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ అన్నారు. చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడ్ల కిషన్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ చలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరుతూ ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిం దన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నర్మద, మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాసచారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మాడిశెట్టి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడేపు గోవర్ధన్ . మండల ఉపాధ్యక్షులు పల్లెవెని రమేష్ , విజయ, లక్ష్మి ్మ, సంపత్ రావు, ఏరువ రమేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి

చందుర్తి – ప్రభాతవార్త:



విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ముందుకు సాగాలని ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర అన్నారు.చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 45 మంది 6 వ తరగతి విద్యార్థులకు స్వామి వివేకానంద సేవాసమితి మల్యాల వారి సహకారంతో మంగళవారం ఉచితంగా టై, బెల్ట్, ఐడికార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ చదువుల్లో, ఆటల్లో విద్యార్థులందరూ పోటీ తత్వంతో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్ నాథ్, రవీందర్,రాజ్ కుమార్, లావణ్య, స్వర్ణలత, రజిత,స్వప్న, మమత,లావణ్య స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు కొడకంటి గంగాధర్,పంచెరుపుల దివ్యసాగర్, మోత్కుపల్లి మధు,లోకోజు సతీష్, ఎన్నం శ్రీకాంత్, పొంచెట్టి నవీన్,సాన జలందర్,గొల్లపల్లి సాయి కృష్ణ,లక్క అనిల్, అనపర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్ఫార్మర్ పనులు పరిశీలించిన ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట్ 33/11కేవీ సబ్స్టేషన్ లో సామర్థ్యానికి మించి లోడు నమోదు అవుతున్న దృష్ట్యా రూ.85 లక్షలతో అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ మంజూరి కాగా, మూడు రోజుల క్రితం సబ్స్టేషన్ కు తరలించారు. దీని స్థాపనకు అవసరమయ్యే విస్తరణ పనుల పురోగతిని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలని, 18 వ తేదీ లోగా అందుబాటులోకి తేవాలని గుత్తేదారుకు సూచించారు. ఖరీఫ్ పంటల కొరకు లోడు రోజురోజుకూ అనూహ్యంగా పెరుగుతుందని, వాటిని తట్టుకోవాలంటే రెండవ 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ వినియోగంలోకి తేవడం అత్యావశ్యకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి డీఈ మధుసూదన్, మల్లాపూర్ ఏడీఈ మనోహర్, కన్స్ట్రక్షన్ ఏడీఈ రాజబ్రహ్మాచారి, ఏఈ రవి, సబ్ ఇంజినీర్ చవాన్ ఇందాల్, లైన్మన్ రాము, గుత్తేదారు లింగం పాల్గొన్నారు.




## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నా

**సీబీఐ విచారణలో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర బయటపడాలి**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**మంథని,ప్రభాతవార్త:**



గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు. ఇది న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుం దన్నారు. మంథనిలో నడిరోడ్డుపై అడ్వకేట్ వామన్‌రావు దంపతులు హత్యకు గురైతే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. నిష్పక్షపాతంగా విచారణ చేయకుండా అసలు దోషులను కాపాడిందన్నారు. కుమారుడు, కోడలిని కోల్పోయిన ఆ వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సిన అప్పటి ప్రభుత్వ పెద్దలు విచారణను తప్పుదోవ పట్టించి అసలు హంతకులను కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ప్రజా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కోరినా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. చివరకూ న్యాయమే గెలుస్తుందన్నారు.

## గ్రంథాలయాల ఏర్పాటుతో నిరుద్యోగులకు మేలు

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి**

**మానకొండూర్.ప్రభాతవార్త:**



గ్రామాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుతో యువతకు, విద్యార్థులకు , నిరుద్యోగులకు ఎంతో మేలు అవుతుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయ ఏర్పాటుకు సిద్దిపేట జిల్లా, తోర్నాల కు చెందిన పి.కిషన్ రావు గ్రంథాలయం అభివృద్ధికి రూ. 25 వేల రూపాయలు అందించడం అభినందనీయమన్నారు. గ్రంథాలయాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ జనరల్ సెక్రెటరీ మూల హరీష్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ ఓదెలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్ వాల అంజుత్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, చలిగంటి సంపత్, దూలం దేవేంద్ర, రావుల పెద్దరవి, మాషం రామకృష్ణ, రెడ్డి రమేష్, చిన్న రవి, మాశం సాగర్, ముక్కెర సతీష్ , లక్ష్మణ్ , రమేష్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంఘాలను ఏర్పాటు చేయాలి ఏపీఎం సంపత్

**ఓదెల ,ప్రభాతవార్త:**



ఓదెల మండలం లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ మల్లికార్జున మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఓదెల రైతు వేదికలో నూతన సంఘాల నిర్మాణంపై ఏపీఎం సంపత్ మండలంలోని గ్రామైక్య పాలకవర్గ సభ్యులకు వివోఏ లకు శిక్షణను ఇచ్చారు ఈ సందర్భంగా ఏపీఎం సంపత్ మాట్లాడుతూ గ్రామాలలో సంఘాలలో లేకుండా ఉన్నటువంటి మహిళలను, వికలాంగులను, వృద్ధులను, కిశోర బాలికలను సంఘాలలో చేర్పించాలని అదేవిధంగా ప్రాజెక్టు నూతనంగా వృద్ధ సంఘాలను వికలాంగుల సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం సంపత్, సీసీ లు మారెళ్ళ శ్రీనివాస్ పాలితం మల్లయ్య, కొమురయ్య విజయ రాజకుమారి, భవాని, రాము మండల సమైక్య అధ్యక్షులు స్వప్న రెడ్డి కార్యదర్శి పోలోజు అనుష కోశాధికారి జంగా అనూష లతో పాటు వివిధ గ్రామ సమాఖ్య ఓబీలు, వివోఏ లు పాల్గొన్నారు.

## జరిమానా విధించిన బల్దియా అధికారులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్న దుకాణదారులకు రామగుండం నగర పాలక సంస్థ జరిమానా విధించింది . మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ అధికారులు మేడిపల్లి సెంటర్ లో నిర్వహించిన తనిఖీలలో ఒక చికెన్ సెంటర్ తో పాటు ప్రక్కనే ఉన్న మరో బేకరీ లో నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్నట్లుగా గుర్తించి నిర్వాహకులకు చెరో వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగించడం పునరావృత్తమయితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి, వార్డు అధికారులు శ్యామ్ , అభినవ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ ,సానిటరీ జవాన్ సూర్య తదితరులు పాల్గొన్నారు .

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని బిజెపి నాయకులకు పిలుపు

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు ,మండల కార్యశాల కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు సంపూర్ణ రుణమాఫీ చేయలేదని, రైతుబంధు 15000 ఇవ్వాలని, వృద్ధాప్య, బీడీ పింఛను 4వేలకు పెంచాలని అదే విధంగా వికలాంగులకు 4000 ఉన్న పింఛన్లు 6000 పెంచాలని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 ఇవ్వాలని, 18 నెలలు గడుస్తున్న ఇంకా అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని వాటిని త్వరితగతన మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని మన దేశ ప్రత్యేకంగా అలాగే సైనికుల విజయాలను పురస్కరించుకొని 179 వ స్వతంత్ర వేడుకల్లో భాగంగా హర్ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని అలాగే ప్రతి ఇంటిపై మన జాతీయ జెండా ఎగరాలని మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ మన దేశ సైనికులకు వందనం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూత్ అధ్యక్షులను శక్తి కేంద్రం ఇన్చార్జిలను కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, తీర్థాల కుమారస్వామి, చెర్లపల్లి రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు మెరుగు సారంగం, మండల ఉపాధ్యక్షులు రావనేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, జీడుల రాజయ్య, కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శాతల్ల కుమార్, మేకల రవి, బేరం తిరుపతి, రామనేని రాజు, చింతం సత్తయ్య, మేకల అనిల్, నల్లాల శ్రీపాల్ రెడ్డి, గొర్రె సురేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ముత్తారంలో అందుబాటులో యూరియా

**కావాల్సినంత యూరియా మాత్రమే కొనుగోలు చేయాలి**

**మండల వ్యవసాయాధికారి జె.అనూష**

**ముత్తారం,ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి జె.అనూష తెలిపారు.మంగళవారం మండలంలోని ఫర్టిలైజర్స్ నిలువలపై స్టాక్ రిజిస్టర్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ ఫర్టిలైజర్స్ డీలర్ల వద్ద,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రోస్‌లో మొత్తం 1500 యూరియా బ్యాగ్‌లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. రైతులు కావాల్సినంత యూరియా మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు.అధిక మొత్తంలో తీసుకొని నిలువ ఉంచాల్సిన అవసరం లేదని అన్నారు.యూరియా నిల్వ చేస్తే అందులో పోషక విలువ తగ్గుతుందని, రైతులు కావాల్సిన మేర మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యేలను కలిసిన గట్టు దుద్దెనపల్లి కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను మంగళవారం మండల పరిధిలోని గట్టు దుద్దునపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య , గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకం కుమార్, నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకంలో భాగంగా గ్రామంలోని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసి, మొదటి దశలో లబ్దిదారులకు రూ. 1లక్ష రూపాయల మంజూరుకు కృషి చేసినందుకు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని కాంగ్రెస్ నేతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పిజిటి ఇంగ్లీష్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్**

**ముత్తారం,ప్రభాతవార్త :**

ముత్తారం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో హవర్లీ బేస్ట్ పిజిటి ఇంగ్లీష్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఇంగ్లీష్‌లో పీజీ (ఎంఏఇన్ ఇంగ్లీష్) కలిగి ఉండాలని, అలాగే బిఇడి అర్హత తప్పనిసరని పేర్కొన్నారు.అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు వారి బయో డేటా సమర్పించాలని, డెమో తరగతి ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 20 చివరి తేదని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం డెమో తరగతి షెడ్యూల్ చేసుకోవడానికి 9885354200 నెంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

# మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా ఇసుక దందా?

## చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ?

ఎండపల్లి, ప్రభాతవార్త:





మండలంలో అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తూ గోదావరి నది దిగువ ప్రాంతంలో ఇసుకను తోడేస్తూ ,మండల శివారు ప్రాంతాల్లో ఇసుకను డంపు చేస్తూ రాత్రి సమయాల్లో అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షల రూపాయలను అర్జిస్తున్నారు .అక్రమ ఇసుక రవాణా మండల ప్రాంతం గోదావరి తీర ప్రాంతం కావడం, పక్కనే పాలకుర్తి, అంతర్గాం మండలం ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువ నుండి అక్రమ ఇసుక రవాణా వ్యాపారులు సిండికేట్ గా మారి ఇసుకను తోడేస్తూ ఎండపల్లి మండలంలోని మారేడుపల్లి ముంజంపల్లి గ్రామాల్లో నీ శివారు ప్రాంతాల్లో చెట్లపొదల మధ్యన ఇసుకను డంపు చేస్తూ అక్రమ రవాణా చేస్తున్నారు.ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు అక్రమ ఇసుక నిల్వలను గ్రామస్తుల విశ్వసనీయ సమాచారంతో అధికారులకు చేరవేసినా అడపా దడపా దాడులతో సరిపెట్టడం ఆయా శాఖల అధికారుల సమన్వయ లోపం అక్రమ ఇసుకసురులకు వరంగా మారింది. నూతన ఎండపల్లి మండలంలో కలిసిన మూడు గ్రామాల పోలీసు మైనింగ్ లు పెద్దపెల్లి జిల్లాలో కొనసాగుతుండడం తో ఇసుక అక్రమ రవాణా వ్యాపారులకు వరంగా మారింది మాయమవుతున్న ఇసుక డంపులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారులు సిండికేట్ గా మారి పాలకుర్తి మీదుగా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామం లో నిల్వ చేసి అక్కడ నుండి జగిత్యాల, ధర్మారం వరకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారం తో రెవిన్యూ, పోలీసు మైనింగ్ అధికారులు ఇసుకను సీజ్ చేసినా రాత్రికి రాత్రే ఇసుకాసురులు, డంప్ లోని సగం ఇసుక ను ఖాళీ చేయడం మైనింగ్ అధికారుల పని తీరుకు అద్దం పడుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. సమన్వయంతోనే అక్రమ ఇసుకకు చెక్ పోలీసు, మైనింగ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయడం,చెక్ పోస్టుల నిర్వహణతో పాటు అక్రమ ఇసుక డంపుల ను గుర్తించి నిల్వ చేసిన వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తహశీల్దార్‌గా అబ్దుల్ మజీద్ బాధ్యతల స్వీకరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల నూతన తహసీల్దారుగా బదిలీపై వచ్చిన అబ్దుల్ మజీద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జరిగిన తాసిల్దార్ల బదిలీల లో భాగంగా గొల్లపల్లిలో తాసిల్దారుగా విధులు నిర్వర్తించిన వరందన్ ను జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు బదిలీ చేయగా బుగ్గారంలో తహశీల్దార్ ఎండి మజీద్ ను గొల్లపల్లికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న తాహసిల్దార్ వరందన్‌ను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. నూతన తాహసిల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జీవన్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ జీ నవీన్ రావు, జూనియర్, రికార్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తిరుపతి పాల్గొన్నారు.

## నేడు మంత్రి అడ్లూరి పర్యటన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేడు మండల కేంద్రం తో పాటు శ్రీరాములపల్లి లలో అభివృద్ధి కార్యక్రమాలలో మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల నుండి వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి తెలిపారు. గొల్లపల్లి మండల కేంద్రంలో క్రీడా మైదానానికి, స్మశాన వాటికకు భూమి పూజ కార్యక్రమం, శ్రీరాములపల్లి లో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

## మంత్రి చొరవతో మండల కేంద్రంలో ఆగనున్న ఎక్స్ ప్రెస్ బస్సులు

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రం, రాజారాం పల్లి, వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో కరీంనగర్ ఆర్టీసీ 2 డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి, మండల కేంద్రం తో పాటు రాజారాంపల్లి వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని , అటు ప్రయాణికులకు ఇటు గ్రామస్తులకు విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందని, ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే బుధవారం నుండి పలు ఎక్స్ ప్రెస్ బస్సులు రెండు స్టేజీలలో ఆపనున్నారని,ఆర్టిసి అధికారులు స్పందించినారని రాజారాంపల్లి గ్రామస్తుడు, సామాజిక సేవకులు ఏలేటి శైలేందర్ రెడ్డి తెలిపారు.



## ప్రజావాణి పిర్యాదుపై ఆర్డీవో విచారణ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ నివాసి మర్రిపెల్లి రాజగంగారాం ప్రజావాణి జగిత్యాలలో సోమవారం ఇచ్చిన పిర్యాదు మేరకు మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ మంగళవారం ముత్యంపేట లో విచారణ నిర్వహించారు. కాగా రాజగంగారాం ఆర్జిపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ల ఆదేశానుసారం విచారణ చేపట్టి, విచారణలో విషయములో ఇరువర్గాల వాదనలు వినిపించడం జరిగిందని, తదుపరి విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కు సమర్పించబడు తుందని ఆర్డీవో తెలిపారు. ఈవిచారణలో తహసీల్దార్ రమేష్ గౌడ్, ఎంపీడీఓ శశికుమార్, ఎంపీవో జగదీష్, ఆర్ఐ రాజేష్, పంచాయతీ కార్యదర్శి ముబీన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శతవార హనుమాన్ చాలీసా యజ్ఞ మహోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం వైభవోపేతంగా శతవార హనుమాన్ చాలీసా యజ్ఞ మహోత్సవంజరిగింది. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం జరుగుతున్న చాలీసా పారాయణం 100వ వారానికి చేరుకోగా, భక్తుల ఆనందం, ఆధ్యాత్మిక ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ఈ సందర్భంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు నుంచి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు హిందూ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు నగర సంకీర్తనలో పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి సన్నిధానం ప్రధాన కార్యక్రమంగా 108 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా, మంత్రోచ్ఛరణల ధ్వనితో ఆకాశమే రణగొణమయ్యింది. భక్తుల హృదయాలు ఆంజనేయ చరణాల ధ్యానంలో లీనమయ్యాయి. పారాయణం అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు మోటూరి మధు, గడప కిషోర్ రావు తదితరులున్నారు.



# ధర్మపురి వార్త

## గణపతి దేవాలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల గణపతి దేవాలయంలో మంగళవారం అర్చకులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి ఆలయం తో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పాలకవర్గం సభ్యులు బొల్లారం పోచయ్య, గుడ్ల రవీందర్, రావర్తి సాయికిరణ్ దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా పాఠాలు బోధిస్తే విద్యార్థులకు సబ్జెక్ట్‌పై పూర్తి స్థాయిలో పట్టు

- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

వేములవాడ, ప్రభాతవార్త.





ఉపాధ్యాయులు ముందుగా సంబంధిత సబ్జెక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు సక్రమంగా పాఠశాలు బోధించాలని, దీంతో విద్యార్థులకు సబ్జెక్ట్‌పై పూర్తి స్థాయిలో పట్టు వస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ గర్ల్స్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ స్టోర్ రూమ్‌లలో తిరిగి, స్వయంగా గరిటతో వంటకాలను కలిపి వాటి నాణ్యతను, ల్యాబ్, లైబ్రరీ, ఆట స్థలంను పరిశీలించారు. విద్యార్థులతో హాస్టల్ వసతులు, నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థుల సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయంలోని 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిజిక్స్, మ్యాథ్స్, ఎకనామిక్స్, ఇంగ్లీష్ పాఠాలను బోధించి, పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కొందరు టీచర్లు విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించలేకపోవడం గమనించి, వారికి సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన 30 బెంచీలను ఇతర విద్యాలయాల నుంచి తెప్పించాల్సిందిగా, ప్రతినిత్యం జిల్లా విద్యాధికారి తనిఖీలు నిర్వహించాల్సిందిగా డిఈఓని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్యామల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

# అధికారులు 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

**-వరద నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టర్‌లతో**
**-సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




అతి భారీ వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం ,రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీకెండ్ వరకు వర్క్ ఫ్రం హోం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు. హైడ్రా, జిహెచ్ఎంసి ,మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజీ కు తరలించాలని సీఎం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రదేశాలకు తరలించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షి ంచాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**- సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై సిఎం దృష్టికి తీసుకెళ్లారు. కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల వరద ప్రదాయని కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువల నిర్మాణానికి భూసేకరణ నిధులను విడుదల చేయాల్సిందిగా కోరారు. ఇప్పటికే గత పది రోజుల క్రితం కుడి ఎడుమ కాలువల నిర్మాణ భూసేకరణ కోసం రూ.10కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇంకా కొన్ని నిధులు విడుదల చేస్తే కుడి ఎడమ కాలువల నిర్మాణం పూర్తవుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. అదేవిధంగా చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అటవీ శాఖ అనుమతులు ఇచ్చి ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ.7కోట్ల పైచిలుకు నిధులు కేటాయించిందని, రోడ్డు నిర్మాణం పూర్తవడానికి మరో 10కోట్ల అవసరం ఉందని, పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొనరావుపేట మండల పరిధిలోని మూలవాగు, పెంటి వాగులపై బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. మూల వాగు, పెంటి వాగుపై ప్రత్యేకంగా ఈ గ్రామాల మధ్య బ్రిడ్జీల నిర్మాణానికి దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. బావుసాయిపేట- వెంకట్రావుపేట గ్రామాల మధ్య, మామిడిపల్లి-నిజాబాద్ గ్రామాల మధ్య, వట్టిమల్ల-నిమ్మపల్లి, వెంకట్రావుపేట-కొండాపూర్ గ్రామాలలో బ్రిడ్జీల నిర్మాణం చేయాలని సిఎంను కోరగా హెచ్ఎం స్కీమ్‌లో సంబంధిత బ్రిడ్జ్జల నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ప్రపంచ బ్యాంకు బృందం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:




హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ప్రపంచ బ్యాంకు బృంద సభ్యులు మంగళవారం సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అసాంక్రమిక వ్యాధులకు (ఎన్‌సీడి) అందుతున్న వైద్య సేవలు, వాటి మెరుగుదల పై ఆసుపత్రి సిబ్బందితో చర్చించి, సేవల మెరుగుదలపై పలు సూచనలు చేశారు. అగ్నిమాపక యంత్రాల పని తీరును పరిశీలించారు. జిల్లా క్వాలిటి మేనేజర్ సాగర్ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించి, విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సిబ్బందికి, రోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డితో పాటు పలువురు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల బోధన తరగతులు, భోజన వసతులు, వసతి గృహనిర్వహణ,స్టోర్ రూమ్ ,వంట గది శుభ్రత, విద్యార్థినుల హాజరు, తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినుల అభ్యాసం, సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని, చిన్న చిన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాలలో సౌకర్యాల పట్ల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే సందర్శనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాధర్,ఏంఈవో కిషోర్,రూరల్ సీఐ సుదాకర్, ఎస్సై గీత, మండల ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు వాణి, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పగిలిన మిషన్ భగీరథ పైపు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో మిషన్ భగీరథ పైపులు పగిలి గత పదిరోజులుగా నీరు వృథాగా పోతుండటంతో కాలనీ మొత్తం బురదమయంగా మారిందని నడవటం,వాహనాలు వెళ్ళటం ఇబ్బందికరంగా ఉందని అధికారులకు తెలిపినా పట్టించుకోవట్లేదని కాలనీవాసులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తొందరగా పైపు లైనుకు మరమ్మతులు చెయ్యాలని కాలనీవాసులు కోరుతున్నారు

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-దగ్ధమైన గోదాంను పరిశీలించిన ఎమ్మెల్యే**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ రంగ ఆస్తులలో అగ్నిప్రమాధాలు జరగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని,గన్ని సంచుల గోదాంలో అగ్నిప్రమాదం జరగడం దురదృష్టకరమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో దగ్ధమైన గన్ని సంచిల గోడౌన్ ను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోదాం పరిసర ప్రాంతంలో కాలనీ వాసులు నివాసం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ముందు ముందు ఎటువంటి నష్టం జరగకుండా మళ్లీ ఇలాంటి సంఘ టనలకు తావు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.గత రెండు రోజుల నుండి మంటలు ఆర్పడానికి కష్టపడుతున్న అగ్నిమాపక సిబ్బందికి మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ మోహన్,ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారు సాయిరెడ్డి,ఆకుల ప్రవీణ్, మొరపు తేజ,జెడి సుమన్,సాగర్,భూమేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# 3లక్షల30 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ నూకపల్లి డబల్ బెడ్ రూం కాలని రోడ్ నెంబర్18 చెందిన షేక్ సలీం కొడుకు రెహాన్ నరాల సంబంధిత వ్యాధితో భాదపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉండగా విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం 3లక్షల 30వేల ఎల్ ఓ సి ని రెహాన్ కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ . ఎల్ ఓ సి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే గారికి సలీం కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# సెల్ ఫోన్ పోతే ఆందోళన చెందవద్దు

-మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి

-జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 27 లక్షల విలువగల 144 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 144 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఇ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , సి ఐ ఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ అజర్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కనీస వేతనాల జీవో విడుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త:

కనీస వేతనాలను సవరిస్తూ గతంలో విడుదల చేసిన ఐదు జీవోలకు యాదాతదంగా గెజిట్ విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని కార్మికశాఖ కార్యక్రమంలో అధికారి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేండ్లలో నాలుగు సార్లు కనీస వేతన సలహా మండలి చేసిన సూచనలను బిఆర్ఎస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేసి కార్మికుల శ్రమను దోచుకున్నారన్నారు. కార్మికవర్గాల ఉద్యమాల ఫలితంగా 2021లో ఐదు షెడ్యూల్డ్ ఎంప్లాయింట్‌లకు జీవోలు విడుదల చేసి యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి గెజిట్ విడుదల చేయకపోవడం వలన కార్మికులు వేలకోట్ల రూపాయలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడి మిల్లులు, క్వారీలు, పెట్రోల్ బంకులు తదితర 73షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, గుండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అధికారుల అప్రమత్తంగా ఉండాలి

-రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశాలు: సీఎం రేవంత్ రెడ్డి

-కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అతి భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. సమావేశానంతరం కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ రెవెన్యూ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు ప్రభుత్వ అధికారులు,ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలనీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులు పాల్గొన్నారు

# గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి

ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 90ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ముందు అఖిల భారత విద్యార్థి సమైక్య జెండా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జెండా ఆవిష్కరణ చేసి ఏఐఎస్ఎఫ్ విద్యార్తి నాయకులకు స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ 1936 ఆగస్టు 12 న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో బెనారస్ లో ఏఐఎస్ఎఫ్ ఏర్పాడి నేటికి 90 ఏళ్ళు అయింది చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అని నినదించి స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనీ తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమంలో పాల్గొని పోరాడిన చరిత గల భారత దేశ మొట్ట మొదటి ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని 90వ వసంతం ల్లోకి అడుగుపెడుతుందని. ఏఐఎస్ఎఫ్ జెండాను విద్యార్థులు తమ హక్కుగా చేర్చుకొని విద్య వ్యతిరేక పోరాటాలు చేయాలని పిలుపు ఇచ్చారు. ఒకవైపు ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చి విద్యను నిరక్ష ్యం చేస్తుంటే మరో వైపు విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్న అధికార యంత్రాంగం దాన్ని నియంత్రణ చేయడం లో విఫలము అవుతుంది ఇది కొంత మంది విద్యార్థుల పై తీవ్రంగా ప్రభావం పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు గంజాయికి వ్యతిరేకంగా పోరాడాలని భవిష్యత్తు సమర శిల పోరాటాలకు విద్యార్థులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వెన్న మహేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలీక్ ఉపాధ్యక్షులు మంద రాకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య భరత్ రాథోడ్ వేణు సంజయ్ రేవంత్ సాయి హర్ష నిఖిల్ మణి దీప్ సోహైల్ సాహిబ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలను సంఘాలలో చేర్చాలి

జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభ్నుత్వ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం అనుగుణంగా పేదరిక నిర్మూలన సంస్థసెర్ప్ ఆదేశాల ప్రకారం జిల్లా లో ఇంకా సంఘాలలో చేరని ఆయా కేటగిరి వారీగా సంఘాలు చేయాల్సిన బాధ్యత సెర్ప్ సిబ్బంది, మండల సమాఖ్య ల పైన ఉన్నదని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు.ఈరోజు జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి సంస్థ గత నిర్మాణం విభాగం అర్హులైన వృద్ధ మహిళలను వయోజన వృద్ధుల సంఘాలు, దివ్యంగా మహిళలను దివ్యంగా సంఘాలు, 15సంవత్సరాల నుండి 18సంవత్సరాల మద్యలో ఉన్న కిషోర బాలికల సంఘాలలో చేర్చడం, సంఘాలు చేయడం తదితర అంశాలపై ఏటీఎం సీసీలు, , మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, సభ్యురాళ్లతో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.గ్రామాల్లో గ్రామ పంచాయితీ లో ఉన్న ఓటరు లిస్టు, చేయుత పింఛన్లు, దివ్యంగుల పింఛన్ లిస్టు ప్రకారం స్వశక్తి సంఘాలలో ఉన్న వారిని గుర్తించి, ఇంకా సంఘాలలో లేని వారి వివరాలు సేకరించి సెర్ప్ నిర్దేశించిన నాలుగు రకాల సంఘాలను చేయాలనీ, అందుకోసం ఈ నెల 14వ తేది వరకు మండల, గ్రామ స్థాయి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 15వ తేది నుండి 30వ తేదీ లోపు సంఘాలు ఏర్పాటు చేసిబ్యాంక్ లల్లో ఖాతాలు తీయాలని తెలియజేయడం జరిగింది.ఇలా ఆయా కేటగిరి వారీగా సంఘాలలో చేరిన వారికి ప్రత్యేక రుణాలు ఇప్పించడం, శిక్షణ లు ఇప్పించడం, ఆదాయభివృద్ధి యూనిట్ల ను నెలకొల్పి వారికి ఆర్థికంగా బాసటగా నిలవడం, సామాజిక భద్రత, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆయా ప్రభుత్వ సంస్థ లతో ఇతర సంక్షేమ పథకాలు అందేలా చేయడం లాంటి అంశాలు కల్పించలానే ఉద్దేశ్యం తో ఇట్టి సంఘాల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకోసం సెర్ప్ సిబ్బంది, గ్రామ స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ శిక్షణ ఇవ్వడం జరిగింది.యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ అరుణ సవిత మాట్లాడుతు బ్యాంక్ లింకేజి కి సంబందించి అర్హులైన ప్రతి సంఘానికి అర్హత ని బట్టి ఇరవై లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వం ద్వారా వడ్డీ లేని ఋణాలు ఇవ్వడం జరుగుతుందని, కాబట్టి ఆయా మండలాల్లో ఉన్న ఆయా బ్యాంక్ లల్లో డాక్యుమెంట్లు ఇచ్చి లింకేజి ప్రగతి పెంచేలా కృషి చేయాలనీ అన్నారు.అంతకు ముందు ఆయా మండలాల నుండి వచ్చిన మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, రూరల్ మండలం కి చెందిన అత్యంత సీనియర్ మరియు వ్యవస్థపాక సమాఖ్య అధ్యక్షురాలు రాజవ్వ ఆమె అనుభవాలు, అభిప్రాయాన్ని తెలియజేసి సభను ఉత్సాహ పరచడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సెర్ప్ ఎపిడీ సునీత,జిల్లా ఐబీ డిపియం విజయ భారతి, మార్కెటింగ్ డిపియం రమేష్, ఫైనాన్స్ డిపియం నారాయణ, పింఛన్ డిపియం నాగేశ్వర్ రావు,జిల్లా కార్యాలయ ఎపియం లు త్రివేణి, వి.గంగాధర్,ఏ.శ్రీనివాస్, అహ్మద్ హుస్సేజ్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి.సరోజన, కార్యదర్శి ఎస్. ఆమని, కోశాధికారి సి. హెచ్. హరిత, అన్ని మండలాల ఎపియం లు, సి. సి. లు, మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, సభ్యురాళ్ల తదితరులు హాజరయ్యారు.

# ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ

మంత్రి ఆదేశాలతోముత్యంపేట గ్రామానికి వెళ్ళిన ఆర్డీవో రెవెన్యూ సిబ్బంది

ఇరు వర్గాలను విచారించిన అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం ముత్యంపేట గ్రామ నివాసి మర్రిపెల్లి రాజగంగారాం ప్రజావాణి లో ఇచ్చిన ఆర్జిపై జిల్లా కలెక్టర్,, మంత్రి ఆదేశానుశారం మంగళవారం రెవెన్యూ డివిజనల్ అధికారి, మెట్ పల్లి విచారణ జరిపియున్నారు ఇట్టి విచారణ లో విషయములో ఇరువర్గాల వాదనలు వినిపించడం జరిగింది తదుపరి విచారణ నివేదిక శ్రీయుత జిల్లా కలెక్టర్ కి సమర్పించబడుతుందని తెలిపినారు ఇట్టి విచారణ లో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవో ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

